18 వ వసంతంలోకి ...
సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
గురువారం 5 సెప్టెంబర్ 2024 | పేజీలు : 12

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు
- పి.హెచ్.సి. వైద్యాధికారులకు, సూపర్‌వైజర్లకు ఆదేశం





రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 04) : మిగతా 2లో

# మట్టి గణపయ్యనే పూజిద్దాం

- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక పిలుపు




రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 04) : మట్టితో తయారుచేసే వినాయకుణ్ణే పూజిద్దామని, భక్తిని పూజగా అర్పిద్దామని, పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులను వినియోగించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కె. శశాంక అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... మిగతా 2లో

# అభివృద్ధి పనులకు భూములు ఇవ్వడం హర్షణీయం

- వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్
- సర్వే నెం.19 రైతులకు పరిహారం, ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 4): అభివృద్ధి పనులకు భూములు ఇవ్వడం హర్షనీయమని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్ మండలంలోని అప్పాయిపల్లి గ్రామ శివారులోని సర్వే నెం. 19లో చేపట్టనున్న మెడికల్, వైద్య కళాశాలల ఏర్పాటుకు మిగతా 3లో



రైతులకు చెక్కులు, ఇళ్ల స్థలాల పట్టాలు అందిస్తున్న దృశ్యం

# అక్రమాలను సహించేది లేదు

- క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం
- హైడ్రా కమీషనర్ రంగనాథ్



గ్రామస్తులతో మాట్లాడుతున్న హైడ్రా కమీషనర్ రంగనాథ్

కీసర, మేజర్ న్యూస్ (సెప్టెంబర్,04)ః చెరువులు, ప్రభుత్వభూముల్లో అక్రమ నిర్మాణాలనుసహించేది లేదని, ఎంతటివారినైనావదిలిపెట్టి బోమని హైడ్రా కమిషనర్‌రంగనాథ్‌హెచ్చరించారు. దమ్మాయిగూడ,అంబేద్కర్ నగర్‌ప్రాంతంలో చెరువు పరిసర ప్రాంతాల్లోవెలిసిన అక్రమ నిర్మాణాలను మున్సిపల్ కమిషనర్ ఎ. నాగమణి, చైర్పర్సన్ ప్రణీత శ్రీకాంత్ గౌడ్ తో కలిసి బుధవారం అక్రమాలను పరిశీలన చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ.. మున్సిపాలిటీలోని హైడ్రా ఆపరేషన్ షూరు చేసిందని, అక్రమ కట్టడాలతో చెరువు నిండినప్పుడు ఇల్లు సంపూర్ణంగా మునిగిపోతూ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అక్రమ కట్టడాలను గుర్తించాం త్వరలోనేతొలగిస్తామని అన్నారు.చెరువులో అక్రమనలతో కొద్దిపాటి వర్షానికే చెరువు నిండి ఓవర్ ఫ్లోతో దమ్మాయిగూడ మున్సిపాలిటీలోని పలుకాలనీలు మునిగి పోతున్నాయనికమిషనర్ రంగనాథ్ దృష్టికితీసుకెళ్లడంతో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చరు. చెరువులు, కుంటలు, ప్రభుత్వభూములను ఆక్రమిస్తున్న వారిపైక్రిమినల్ కేసులు నమోదు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీపీఓ శ్రీదేవి, కౌన్సిలర్ వసుపతి రమేష్ గౌడ్, మేనేజర్ ఎ. వెంకటేశం, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల కారణంగా జరిగిన
# నష్టాన్ని అంచనా వేయాలి

- సంబంధింత అధికారులకు కలెక్టర్ ఆదేశం



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 04) : రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా జిల్లాలో జరిగిన నష్టాన్ని అంచనా వేసి నివేదికలు వెంటనే సమర్పించాలని జిల్లా కలెక్టర్ శశాంక సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ శశాంక సంబంధిత అధికారులతో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా జిల్లాలో జరిగిన ఆస్తి, ప్రాణ,పంట నష్టాన్ని అంచనా వేసి నివేదికలు సమర్పించడం పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలు కారణంగా జిల్లాలో జరిగిన ఆస్తి, ప్రాణ,పంట నష్టాన్ని అంచనా వేయాలన్నారు. అధికారులు అంచనా వేసి నివేదికలు వెంటనే అందించాలని ఆదేశించారు. ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా ప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు. టెంపరరీ పునరుద్ధరణ నివేదికను కూడా సమర్పించాలని, వనరబులిటీ మ్యాపింగ్ కూడా తయారు చేసి సమర్పించాలని ఆదేశించారు. వర్షాలు పడినప్పుడు వాగులు, చెరువులు పొంగినప్పుడు జరిగిన సంఘటనలు వివరాలు సమర్పించాలన్నారు. మిగతా 2లో

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి వెళ్లేలా
# మీడియా కృషి చేయాలి

- మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్
- ప్రభుత్వ సంక్షేమ పథకాల సమాచారాన్ని ప్రజలకు చేరవేయడంలో పిఐబి ప్రముఖ పాత్ర
- జిల్లా పాలనాధికారి గౌతమ్ పోట్రూ




సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి ఈటెల

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 04)ః కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తోన్న సంక్షేమ పథకాలు అట్టడుగు స్థాయిలో ఉన్న ప్రజానికానికి చేరేలా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని, ఆ సంక్షేమ పథకాలు లబ్దిదారులకు చేరాయా లేదా అని నిర్ధారించుకొని వార్తలు రాయాల్సిన బాధ్యత పాత్రికేయులదని మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ అన్నారు. బుధవారం మేడ్చల్ మల్కాజ్ గిరి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో పత్రికా సమాచార కార్యాలయం ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఏర్పాటు చేసిన వార్తలాప్ – వర్క్ షాప్‌లో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన సమగ్ర సమాచారం మీడియా ద్వారా ప్రజలకు చేరవేయడంలో పత్రికా సమాచార కార్యాలయం (పిఐబి) ప్రముఖ పాత్ర పోషిస్తోందని ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా పాలనాధికారి గౌతమ్ పోత్రు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మిగతా 3లో

# సీజనల్ వ్యాధిల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**– రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు – పి.హెచ్.సి. వైద్యాధికారులకు సూపర్వైజర్లకు ఆదేశం**

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 04) : సీజనల్ వ్యాధిల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం నాడు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కేంద్ర కార్యాలయంలో జిల్లాలోని అన్ని పి.హెచ్.సి. వైద్యాధికారులకు సూపర్వైజర్లకి సీజనల్ వ్యాధుల పట్ల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ సీజన్లో నీటి ద్వారా, దోమల ద్వారా, గాలి ద్వారా కొన్ని వ్యాధులు వచ్చే అవకాశం ఉందని అందులో ప్రధానంగా ప్రస్తుతం దోమల ద్వారా డెంగు జ్వరాలు ఎక్కువగా వస్తున్నాయని మనం చూస్తూనే ఉన్నాం. కానీ వాస్తవానికి 2022లో 765 కేసులు 2023లో 543 కేసులు 2024లో ప్రస్తుతం 210 కేసులు మాత్రమే ఈ సంవత్సరం రావడం జరిగింది. మరి చాలావరకు పత్రికల ద్వారా కేసులు ఎక్కువగా వస్తున్నాయని చూస్తున్నాము. దీనికి స్పందనగా సిబ్బంది అందరూ కేసులు వచ్చిన వెంబడే మనం ముందు జాగ్రత్త చర్యలు చేయాలని సూచించారు. అందులో ఫీవర్ సర్వే తర్వాత లైన్ డిపార్ట్మెంట్స్ తో కలిసి పాగింగ్ చేయించడం పైరత్వం వంటివి స్ప్రే చేయించడం ఆయిల్ బాల్స్ ను వదలడం గాంబిసియ చేపల్ని వదలడం వంటి కార్యక్రమాలను చేస్తూ ప్రజలకు వీటి పట్ల అప్రమత్తంగా ఉండేటట్టు దోమలు పుట్టకుండా నిలువ నీటిని లేకుండా డ్రై డే ఫ్రైడే చేయవలెనని అదేవిధంగా కుట్టకుండా ఇంటి కిటికీలకు మెస్ అదేవిధంగా ధోమతెరలను వాడే విధంగా ప్రజల్ని చైతన్యం చేయాలని సూచించారు. అదేవిధంగా మాతాశిశు సంరక్షణ చర్యలలో అందరు గర్భవతుల నమోదు తో పాటు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు అయ్యేటట్టుగా చూడాలని పుట్టిన ప్రతి బిడ్డకి 100% వ్యాక్సినేషన్ చేయాలని సూచించారు. క్షయవాది కార్యక్రమంలో కొత్త కేసులు గుర్తించడమే కాకుండా చికిత్సతో పాటు వాళ్లకు అందవలసిన డబ్బులు సకాలంలో వచ్చేటట్టుగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు జిల్లా ఉపవైద్య ఆరోగ్యశాఖ అధికారులు వైద్యాధికారులు మరియు క్షేత్ర సాయి సిబ్బంది పాల్గొన్నారు.

## భూమి అక్రమణ పై బాలాపూర్ తాసిల్దార్‌కు ఫిర్యాదు

**★నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు తోపాటు కె.తిరుపతయ్య**





బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 04): నాదర్గుల్ సున్నం చెరువు ఎఫ్ టి ఎల్ పరిధిలో కొంతమంది వ్యక్తులు రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమ లేఔట్లు బై నెంబర్లతో వేసిన వారిపై వెంటనే చర్య తీసుకోవాలని నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు బాలాపూర్ తాసిల్దార్ ఇందిరా దేవికి విజ్ఞప్తి చేశారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగుపేటలో నాదర్గుల్ సున్నం చెరువు ఫుల్ ట్యాంకు లెవెల్ (ఎఫ్ టి ఎల్) పరిధిలో కొంతమంది వ్యక్తులు రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమ లేఅవుట్లతో బై నెంబర్లు వేసిన విషయమై బాలాపూర్ తాసిల్దార్ కు ఫిర్యాదు చేయడం జరిగిందని నాయి బ్రాహ్మణ సేవా సంఘం మీర్పేట్ కు చెందిన కామోజీ తిరుపతయ్య తెలిపారు. ఈ మేరకు బుధవారం స్థానిక బాలాపూర్ తాసిల్దార్ ఇంద్రాదేవికి వినతిపత్రం అందజేయడం జరిగిందని అన్నారు. కలుపుకొని మూడు ఎకరాలు (3.00) ఉంటే నాలుగు ఎకరాల నర (4.20) లంచగొండి అధికారులతో డాక్యుమెంట్లు చేసుకొని రిటైల్ ప్లాట్లుగా చేసి చెరువు భూమిని ఎఫ్ టి ఎల్ లో అక్రమంగా సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. బంగారు కృష్ణ బంగారు బాబు బంగారు జంగయ్య బంగారు మల్లేష్ రియల్ ఎస్టేట్ వ్యాపారులు గూడూరు నరసింహారెడ్డి ఏ ఏం ఆర్ వెంచర్ ఏ రఘుమారెడ్డి, రంగయ్య గౌడ్ మొదలైన వారు ప్రహరీ గోడలు ప్లాట్లు ఇళ్ళ నిర్మాణాలు జరుపుతున్నారని అక్రమ నిర్మాణాల గురించి ఎమ్మార్వో హైడ్రా అధికారులకు కి దరఖాస్తు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు తోపాటు కామోజీ తిరుపతయ్య తదితరులు ఉన్నారు.

## వినాయక చవితి ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు

**- అవాంఛనీయ సంఘటనలు జరిగితే చట్టపరమైన చర్యలు తప్పవు**

**- ఇబ్రహీంపట్నం ఏసిపి కెవిపి రాజు - గణేష్ మండపం వద్ద నిర్వాహకు లే బాధ్యత వహించాలి :సీఐ శంకర్ కుమార్**





యాచారం మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 04): వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు నిమజ్జన కార్యక్రమాన్ని శాంతియుతంగా జరుపుకోవాలని ఇబ్రహీంపట్నం ఏసిపి కెవిపి రాజు అన్నారు. బుధవారం యాచారం మండల కేంద్రంలో సాయి శరణం ఫంక్షన్ హాల్లో యాచారం సీఐ శంకర్ కుమార్ ఆధ్వర్యంలో యువకులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..
హిందువులలో వినాయక చవితి గొప్ప పండుగని, సమావేశానికి హాజరైన వారందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి సంవత్సరం వినాయక నిమజ్జనం నవరాత్రులు జరుపుకునే పండుగ జరుపుకుంటారు. గణేష్ మండపాల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. మండపాల ఏర్పాటుకు ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా శాంతిభద్రతలతో నిర్వాకులు కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరారు. గణేష్ ని మండపంలో విద్యుత్ శాఖ అనుమతి తప్పనిసరి అని వెల్లడించారు. మండపంలో అధ్యక్ష కార్యదర్శులు బాధిత వహించాలన్నారు. మండపం దగ్గర మత్తు పానీయాలు అమ్మకూడదని హెచ్చరించారు. గణేష్ విగ్రహాల ఊరేగింపు శోభ యాత్ర లో పోలీస్ భారీ బందోబస్తు ఏర్పాటు చేయునట్లు వెల్లడించారు. చెరువులు కుంటల దగ్గర బార్కెట్లు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. సాయంత్రం 6 గంటల నుండి రాత్రి పది గంటల వరకు భజన కీర్తనలు చేసుకోవాలన్నారు. మండపం వద్ద డిజె అనుమతి లేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు ఉయ్యాల మధు, సత్యనారాయణ, ఏఎస్ఐ శంకర్, హెడ్ కానిస్టేబుల్ కందుకూరు శివ, అశోక్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సూర్యఎఫెక్ట్

**– బీజేఎంసీ విఘ్నేశ్వర కాలనీలో నెలకొన్న రోడ్ల సమస్యకు పరిష్కారం చూపేందుకు ముందుకు వచ్చిన రావులకోళ్ల నాగరాజు, కార్పొరేటర్ రవీందర్‌రెడ్డిలు**



గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 04) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని ఒకటవ వార్డులోని విఘ్నేశ్వర కాలనీలో నెలకొన్న రోడ్ల సమస్యకు పరిష్కారం చూపడానికి కార్పోరేషన్ బీఆర్ఎస్ పార్టీ అద్యక్షులు రావులకోళ్ల నాగరాజు, 4 వ వార్డు కార్పొరేటర్ రవీందర్‌రెడ్డిలు స్పందించారు. గత రెండు రోజులుగా సూర్య దినపత్రికలో వచ్చిన కథనాలకు స్పందించిన వారు విఘ్నేశ్వర కాలనీలో పర్యటించారు. కాలనీలో రోడ్ల దుస్థితిని చూసి వారు షాకయ్యారు. కాలనీలో రోడ్ల సమస్య పరిష్కారం చొరవ చూపుతామని వారు హామీ ఇచ్చారు. అనంతరం కార్పోరేషన్ కమిషనర్‌ను కలిసి సమస్యను పరిష్కరించాలని వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. బీజేఎంసీలో అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. ప్రజలు మౌలిక వసతులు కల్పించాలని, అధికారులు, ప్రజా ప్రతినిధుల చుట్టూ తిరిగినా స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బురదలో రాకపోకలు కొనసాగించలేక ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు దురుసుగా ప్రవర్తించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వీలైనంత త్వరగా కాలనీలో రోడ్ల సమస్యను పరిష్కరించాలని, లేఇన యెడలో తమ పార్టీ నాయకులతోకలిసి ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు జయప్రకాష్, ప్రధాన కార్యదర్శి సిద్ధప్ప తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపయ్యనే పూజిద్దాం

**మొదటిపేజీ తరువాయి...**
పర్యావరణాన్ని పరిరక్షించడానికి మట్టి గణపతులనే పూజిద్దాం అన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ని నిర్మూలించే దిశగా మట్టిచే చేయబడ్డ గణనాథులను ఏర్పాటు చేసుకునేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. పోల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులతో కలిసి ఉచిత మట్టి వినాయకులను పంపిణి చేశారు. ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను పూజకు వినియోగించుకోవాలని, పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని పిలుపునిచ్చారు. వినాయక చవితి పండుగ సందర్భంగా జిల్లాలోని ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరు మట్టితో తయారు చేసిన వినాయకులను వాడాలని అన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను సమన్వయంతో భక్తి శ్రద్దలతో నిర్వహించుకోవాలని అన్నారు. రసాయనాలతో తయారుచేసిన విగ్రహాల వలన పర్యావరణం కలుషితం అవుతున్నదని, కాలుష్య నివారణకు, పర్యావరణాన్ని కాపాడుకోవడానికి మట్టి వినాయకులను వినియోగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ ఇంజనీర్ జి. శ్రీవాస్తవ మరి యు ఏ ఇ ఎస్. ఆర్. మహేష్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల కారణంగా జరిగిన నష్టాన్ని అంచనా వేయాలి

**మొదటిపేజీ తరువాయి...** వర్షాలు పడినప్పుడు ప్రతిసారి ఎదుర్కొంటున్న ప్రాంతాలను గుర్తించాలని తెలిపారు. ప్రమాదం చోటు చేసుకునే ప్రాంతాలను గుర్తించి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో అధికారులంతా అందుబాటులో ఉండి పరిస్థితులు పరిశీలించాలని ఆదేశించారు. సంబంధిత శాఖల అధికారులు బాధ్యతగా పని చేయాలని అన్నారు. చిన్న వర్షాలకు, భారీ, అత్యంత భారీ వర్షాలకు రోడ్లు, బ్రిడ్జిలు, కల్వర్టులు దెబ్బతిని రాకపోకలకు అంతరాయం కలిగే వాటిని గుర్తించి అక్కడ అధికారులను నియమించి ఎలాంటి ప్రమాదాలు, ఆస్తి, ప్రాణా నష్టం జరగకుండా నివారించడానికి కృషి చేయాలని సూచించారు. వరదల కారణంగా లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షితంగా తరలించేందుకు పునరావాస కేంద్రాలను గుర్తించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, డిపిఓ సురేష్ మోహన్, సిపిఓ సౌమ్య, వ్యవసాయ అధికారి నర్సింహా రావు, ఇరిగేషన్ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా నియమించండి : మాజీ వైస్ ఎంపీపీ గజ్జి రామకృష్ణ యాదవ్

**ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేత**



యాచారం మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 04): ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా యాచారం మాజీ వైస్ ఎంపీపీ గజ్జి రామకృష్ణ యాదవ్ ను నియమించాలని, ఇబ్రహీంపట్నం ప్రగతి భవన్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు. బుధవారం ఈ కార్యక్రమంలో భాగంగా.. ఆయన మాట్లాడుతూ... మార్కెట్ కమిటీ ఏర్పడిన నాటినుండి ఇప్పటివరకు యాచారం మండలానికి చైర్మన్ గాని, వైస్ చైర్మన్ గాని కేటాయించలేదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు.మండల పరిధిలో గునుగల్ గ్రామానికి చెందిన గజ్జి రామకృష్ణ యాదవ్ కు కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడు, మండల పరిషత్ వైస్ ఎంపీపీగా ఐదు సంవత్సరాలు సేవలు, అనుభవం ఉన్న నాయకుడు మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటిసి లక్ష్మీపతి గౌడ్, బాసాని బుచ్చిరెడ్డి, మూడేడ్ల వెంకట్ రెడ్డి, రాజిరెడ్డి, ఇటుకల లక్ష్మారెడ్డి ఎమ్మెల్యే రంగారెడ్డికి తెలిపారు. ఎమ్మెల్యే గజ్జి రామకృష్ణ యాదవ్ పైన సానుకూలంగా స్పందించారు. మార్కెట్ కమిటీ నియమాకములో తప్పకుండా అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి వెళ్లేలా మీడియా కృషి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ

**మొదటిపేజీ తరువాయి...**
పిఐబి లాంటి కేంద్ర ప్రభుత్వ కార్యాలయం నేడు మన మధ్యకు వచ్చి జిల్లా స్థాయిలో వర్క్ షాప్‌లను నిర్వహిస్తోందని, ఇందుకు పిఐబి బృందాన్ని అభినం దిస్తున్నట్లు తెలిపారు. క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏ విధంగా అమలు అవుతున్నాయో దానికి సంబంధించిన ఫీడ్బాక్ అందించాల్సిన బాధ్యత పాత్రికేయులదేనని పాలనాధికారి అన్నారు. కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఆధీనంలోని పత్రికా సమాచార కార్యాలయం ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా పని చేస్తోందని, కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన కచ్చితమైన సమాచారాన్ని ప్రజలకు, మీడియాకు చేరవేయడంలో పత్రికా సమాచార కార్యాలయం ముఖ్య పాత్ర పోషిస్తోందని తెలంగాణ రాష్ట్ర అదనపు డైరెక్టర్ జనరల్ శృతి పాటిల్ తన స్వాగతోపన్యాసం లో తెలిపారు. జర్నలిస్టులు నైతిక విలువలు పాటిస్తూ, కచ్చితమైన వార్తలను సేకరించి ప్రజలకు మరిన్ని మంచి వార్తలు అందేలా చూడాలని, మనం వార్తలు రాసే ముందు నిర్ధారణ చేసుకోవడం చాలా ముఖ్యమని ఉమా మహేశ్వర రావు అన్నారు. డిజిటల్ యుగంలో మారుతున్న కాలానికి అనుగుణంగా మనల్ని మనం నవీకరించుకు ంటూ వార్తలు అందించాల్సిన అవసరం ఉందని అన్నారు. మీడియాలో విలువలు, అభివృద్ధి జర్నలిజం, అంశాలపై ఆయన మాట్లాడారు. కృత్రిమ మేధ( ఏ 1) రోజురోజుకు అభివృద్ధి చెందుతోందని,ఇది మంచి పరిణామమే కావొచ్చు. అయితే ఈ సాంకేతి కను కొందరు వేరే వాటికి ఉపయోగిస్తుండడం కలవర పెడుతోందని తెలిపారు .కేవలం ఫొటోలు, వీడియోలే కాదు వాయిస్‌ను కూడా ఫేక్ చేయవచ్చు. సాంకేతి కతను సరైన విధంగా వాడుకోవాల్సిన సామాజిక బాధ్యత పౌరులుగా మనందరి పై ఉందని సతేంద్ర గుప్తా అన్నారు. కార్యక్రమంలో పత్రికా సమాచార కార్యాల యం డిప్యూటీ డైరెక్టర్ డా. మానస్ కృష్ణ కాంత్, పిఐబి అధికారులు గాయత్రి, శివ చరణ్ రెడ్డితో పాటు మేడ్చల్ మల్కాజ్ గిరి డీపీఆరో స్వర్ణలత పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న జర్నలిస్టులు

# అభివృద్ధి పనులకు భూములు ఇవ్వడం హర్షణీయం

**మొదటిపేజీ తరువాయి...** భూ సేకరణ పూర్తి కావడంతో బుధవారం స్థానిక కడా కార్యాలయంలో రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ ఆర్.గురునాథ్‌రెడ్డి, సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డితో కలిసి 51 మంది రైతులకు పరిహారంగా ఎకరాకు రూ. 10 లక్షలు, 125 గజాల ఇంటి స్థలం పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గురునాథ్‌రెడ్డి, తిరుపతిరెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి పనులకు రైతులు ముందుకొచ్చి స్వచ్ఛందంగా భూములు ఇవ్వడం అభినందనీయం అన్నారు. భూములు కోల్పోయిన రైతుల కుటుంబాల్లో అర్హతను బట్టి వైద్య కళాశాలల్లో అవుట్ సోర్సింగ్ ప్రతిపాదికన ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఇళ్ల స్థలాలకు లై అవుట్‌లను రూపొందించి ఇందిరమ్మ ఇల్ల నిర్మాణంలో ప్రాధాన్యత కల్పిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అద నపు కలెక్టర్ లింగ్యానాయక్, తాండూర్ ఆర్‌డీవో శ్రీనివాసరావు, కడా ప్రత్యే కాధికారి కె.వెంకట్‌రెడ్డి, కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్, మాజీ ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్, కౌన్సిలర్ శంకర్‌నాయక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సి.బాల్‌రాజ్, కాంగ్రెస్ మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు ఆసిఫ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దేముల్ పోలీస్ స్టేషన్‌లో శాంతి సమావేశం



పెద్దేముల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 04)ః
పెద్దేముల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో గణేష్ పండుగ సందర్భంగా శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో పెద్దేముల్ ఎస్ఐ మరియు తాండూరు రూరల్ సీఐ అశోక్ మాట్లాడుతూ..... గణేష్ ఉత్సవాలాను శాంతి యుత వాతావరణంలో జరుపుకోవాలని, పెద్దగా శబ్దం వొచ్చే డీ. జె. లకు అనుమ తి ఉండదు అని, వినాయక మంటపాలను ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని, అదేవిదంగా వివాదాస్పద స్థలాలలో మంటపాలను నిర్వహిం చాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కోటపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ నారాయణ్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ దారాసింగ్,విద్యా సాగర్, ఎల్లా రెడ్డి, ప్రవీణ్ కుమార్, నరేష్ రెడ్డి, శిబ్లీ, మాజీ సర్పంచ్ శ్రావణ్ వివిధ గ్రామాల ప్రతినిధులు పాల్గొన్నారు.



# గురువులకు... వందనం

**● విద్యార్థుల ఎదుగుదలకు గురువే మార్గదర్శకుడు ● నేడు ఉపాధ్యాయుల వేషధారణలో చిన్నారుల విద్యాబోధన ● గురువులను సన్మానించి, పుష్పగుచ్ఛాలు అందించనున్న విద్యార్థులు ● సామాజిక సేవలోనూ పలువురి కృషి ● నేడు జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం**



**మేడ్చల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 4) :**
రాష్ట్రపతిగా విశేష సేవలందించిన సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం నేడు. ఆయన జన్మదినాన్నే ఉపాధ్యాయ దినోత్సవం (గురుపూజోత్సవం)గా పరిగణిస్తున్నారు. విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించి, విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దడంలో విశేష కృషి చేస్తున్న గురువులను, తమకు విద్య నేర్పిన గురువులకు ప్రతి ఒక్కరు నమస్కరిస్తారు. విద్యార్థుల్లో అభ్యసనా సామర్థ్యాలను మెరుగుపరచడానికి తాము సైతం బోధనా సామర్థ్యాలను మరింత మెరుగు పరుచుకుంటూ చిన్నారుల అవసరాలకు అనుగుణంగా తమను తాము మలుచుకుంటున్న గురువులు విద్యార్థుల నుంచి ఈ గౌరవాన్ని అందుకుంటున్నారు. మన దేశంలో ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటారు. సెప్టెంబరు 5 భారతదేశ రెండవ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా గౌరవనీయమైన ఉపాధ్యాయుడు, పండితుడు, రాష్ట్రపతి, రాజకీయ నాయకుడు. డాక్టర్ రాధాకృష్ణన్ అనేక ప్రసిద్ధ విశ్వవిద్యాలయాలలో ప్రొఫెసర్ గా పనిచేశారు. అతను తన తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులచే ఎంతో గౌరవించబడ్డాడు. భారత రాష్ట్రపతి అయినప్పుడు అతని విద్యార్థులు ప్రతి సంవత్సరం అతని పుట్టిన రోజును పెద్ద ఎత్తున జరుపుకోవాలని అభ్యర్థించారు. దానికి ప్రతిస్పందనగా అతను అలా చేస్తే మరింత ఆనందంగా ఉంటుందని చెప్పాడు. అతని పుట్టినరోజు ఉపాధ్యాయులకు అంకితం చేయబడింది. దానిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటారు. కాబట్టి ఈ విధంగా 1962 నుండి ఈ ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమాన్ని ప్రతి సెప్టెంబర్ 5న జరుపుకుంటారు.

**ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపే అవకాశం :**
ఉపాధ్యాయులు, విద్యార్థుల అభ్యున్నతికి
నిరంతరం కృషి చేస్తుంటారు. ఉపాధ్యాయుల మొదటి ప్రాధాన్యత విద్యార్థులే. ప్రతి విద్యార్థి విద్యా స్థాయిలో మంచి లక్షణాలను అలవర్చుకునేలా, క్రమశిక్షణను అనుసరించేలా ఆయన జాగ్రత్తలు తీసుకుంటారు. ఉపాధ్యాయులు మన సమగ్ర అభివృద్ధికి క్రీడలు, ఇతర కార్యకలాపాలలో పాల్గొనమని ప్రోత్సహిస్తారు. అతను తన విద్యార్థుల అభ్యున్నతి కోసం తాను చేయగలిగినంత చేయడానికి ప్రయత్నిస్తాడు. కాబట్టి ఈ రోజు విద్యార్థులు ఉపాధ్యాయుల పనికి కృతజ్ఞతలు తెలియజేయడానికి అవకాశం ఇస్తుంది.

**గౌరవం చూపించడానికి :**
ఉపాధ్యాయుల దినోత్సవం రోజున విద్యార్థులు తమ ఉపాధ్యాయుల పట్ల గౌరవాన్ని చూపుతారు. ఎందుకంటే ఉపాధ్యాయులు మనకు మార్గదర్శకులుగా వ్యవహరిస్తారు. జీవితంలో సరైన మార్గాన్ని చూపుతారు. ఈ రోజున విద్యార్థులు తమ ఉపాధ్యాయుల గౌరవార్థం వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తారు. కృతజ్ఞతా ప్రసంగాలు ఇస్తారు. వారికి పుష్పగుచ్ఛాలు, కార్డులను బహుమతిగా అందజేస్తారు.

**విద్యార్థి-ఉపాధ్యాయ సంబంధాన్ని బలోపేతం చేయడానికి :**
ఉపాధ్యాయ దినోత్సవం విద్యార్థి, ఉపాధ్యాయుల మధ్య ఈ సంబంధాన్ని మరింత బలపరుస్తుంది. అందుకే ఈ రోజు ప్రాముఖ్యత మరింత పెరుగుతుంది. ఈ రోజున విద్యార్థులు తమ ఉపాధ్యాయుల వలె దుస్తులు ధరించి వారి స్థానంలో బోధిస్తారు. తద్వారా వారు ఉపాధ్యాయుల కష్టాలను తెలుసుకుంటారు. ఈ విధంగా వారు తమ ఉపాధ్యాయుల నిజమైన ప్రాముఖ్యతను అర్థం చేసుకుంటారు. దీని వలన విద్యార్థుల క్షేమం కోసం ఎన్ని కష్టాలు పడాలో తెలుసు. ఇవన్నీ విద్యార్థులకు ఉపాధ్యాయుల పట్ల గౌరవాన్ని పెంచుతాయి. ఇది కాకుండా, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి ఆడే అనేక క్రీడలు, ఇతర కార్యకలాపాలు సైతం నిర్వహించబడతాయి. ఇది వారి బంధాన్ని మరింత బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుంది. ఉపాధ్యాయ దినోత్సవం అనేది విద్యార్థి, ఉపాధ్యాయుల జీవితంలో చాలా ముఖ్యమైన రోజు. ఉపాధ్యాయుల కృషికి, శ్రమకు ప్రత్యేక గౌరవం లభించే రోజు ఇది.

ఆదియుగం నుంచి ఆధునికయుగం వరకు ఆయనే రుషి.. జీవన వికాసానికి నిచ్చెన వేసే అక్షర కార్మికుడు.. సమాజ దేవాలయానికి నిజమైన రక్షకుడు.. ఆయనెవరో కాదు మనందరికీ విద్యా బుద్ధులు నేర్పే గురువు. మనకు తెలియని విషయాలను తెలియజేసే ప్రతీ ఒక్కరూ టీచర్లే. అందుకే మన సమాజంలో అమ్మానాన్నల తర్వాత స్థానం గురువులకు ఇచ్చారు. అందుకే పెద్దలు మాతృదేవోభవ.. పితృదేవోభవ.. ఆచార్యదే వోభవ అన్నారు. పురుషులందు పుణ్యపురు షులు వేరయా అని వేమన చెప్పినట్లు... గురువులందు ఉత్తమ గురువులు వేరు... కొందరు ఉపాధ్యాయులు దీన్ని నిజం చేస్తున్నారు.. చేసే వృత్తిలో సత్ఫలితాలు సాధిస్తూ.. ఎంతో మంది విద్యార్థుల జీవితాలను బంగారుమయం చేస్తున్నారు. ఉపాధ్యాయ ఉద్యోగాన్ని వృత్తిలా భావించకుండా... సేవాభావంతో పని చేస్తు పలువురి మన్ననలు పొందుతున్నారు.. శెభాష్ అనిపించుకుం టున్నారు.. నేడు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సూర్య దినపత్రిక ప్రత్యేక కథనం.



# జిల్లాలో ఇద్దరు సిఐలు బదిలీ

**● ధారూర్ సీఐగా బి. భీమ్ కుమార్, డిసిఆర్బి సీఐగా ఏ.ఆంజనేయులు నియామకం ● జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి వెల్లడి**




వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 04): వికారాబాద్ జిల్లాలో ఇద్దరు సిఐలను బదిలీ చేస్తూ ఐజి ఉత్తర్వులు జారీ చేశారని వికారాబాద్ జిల్లా ఎస్పీ కే.నారాయణరెడ్డి తెలిపారు.ధారూర్ సిఐగా పని చేస్తున్నా రామకృష్ణ ను ఐజి కార్యాలయానికి బదిలీ చేయగా ఆయన స్థానంలో గద్వాల సిఐగా పనిచేస్తున్న బి. భీమ్ కుమార్ ను ధారూర్ సీఐగా నియమించారు. డి సి ఆర్ బి సిఐగా పనిచేస్తున్న ఏం. వెంకటేశం ను ఐజి కార్యాలయానికి బదిలీ చేయగా ఆయన స్థానంలో మోమిన్పేట్ సిఐగా పని చేసిన ఏ. ఆంజనేయులును నియమించినట్లు ఎస్పీ నారాయణ రెడ్డి తెలిపారు.

# గణేష్ ఉత్సవకమిటీలు విధిగా ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

★కడ్తాల్ ఎంబిఏ గార్డెన్‌లో పీస్ కమిటీ సమావేశానికి హాజరైన శంషాబాద్ డిసిపి రాజేష్

★ఉత్సవకమిటిలు, స్థానిక నాయకులకు ప్రభుత్వ నిబంధనలు వివరించిన డిసిపి





కడ్తాల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 04): గణేష్ ఉత్సవకమిటీలన్ని విధిగా ప్రభుత్వ నిబంధనలు పాటించాలని శంషాబాద్ డిసిపి రాజేష్ కోరారు. గణేష్ మండపాల వివరాలను స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఉత్సవకమిటీలు నమోదుచేసుకోవడంతో పాటు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ ఉత్సవ మండపాల ఏర్పాటుమొదలుకొని నిమర్జనం వరకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండ పోలీసులకు సహకరించాలని ఆయన సూచించారు. ఈనెల 7 నుండి ఆరంభమయ్యే గణేష్ నవరాత్రోత్సవాల నేపధ్యంలో కడ్తాల్ మండల కేంద్రం సమీపంలోని ఎంబిఏ గార్డెన్‌లో బుధవారం పీస్ కమిటి సమావేశం ఏర్పాటుచేశారు. కడ్తాల్ స.ఐ శివప్రసాద్, ఎస్.ఐ వరప్రసాద్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి శంషాబాద్ డిసిపి రాజేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి కడ్తాల్‌తో పాటు మండలంలోని వివిధ గ్రామాలు, తాండాల గణేష్ ఉత్సవకమిటీల సభ్యులు, కడ్తాల్ తాజా మాజీ జడ్‌పిటిసి జర్పుల దశరథ్‌నాయక్, తాజా మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనర్సింహ్మారెడ్డి, తాజా మాజీ ఎంపిటిసి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో డిసిపి రాజేష్ మాట్లాడుతూ మండపం ఏర్పాటుచేసే ఉత్సవకమిటీలు కచ్చితంగా ఆన్లైన్‌లో వారి వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. అదేవిధంగా ఉత్సవమండపాలకు విద్యుత్‌శాఖ అనుమతి పొంది రాత్రి 10గంటల తర్వాత ఎలాంటి సౌండ్ సిస్టమ్‌ను మండపాల ఎదుట వినియోగించరాదని తెలిపారు. అదేవిధంగా వినాయక నిమజ్జనం సమయంలో ఎలాంటి డిజె సౌండ్‌బాక్సులు అనుమతించబడవని డిసిపి వెల్లడించారు. ఉత్సవకమిటీలు ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిసిపి వివరించారు. గణేస్ నిమర్జనోత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఉత్సవకమిటీలు, ప్రజలంతా పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలు, తాండాల గణేష్ ఉత్సవకమిటీలతో పాటు మాజీ సర్పంచ్ వేణుగోపాల్, స్థానిక నాయకులు కంబాలపల్లి పరమేష్ , జాంగిర్‌బాబా తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల నేపథ్యంలో నల్లవారిపల్లికి బస్సుల రాకపోకలు బంద్

★బిటిరోడ్డు మంజూరై యేడాది దాటినా నేటికి ప్రారంభానికి నోచుకోని పనులు ★భారీ వర్షాలకు మట్టిరోడ్డు దెబ్బతిని గ్రామం మీదుగా ఆర్టీసి బస్సుల రద్దు ★వెంటనే బిటిరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించి ఇబ్బందులు తీర్చాలంటున్న స్థానికులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 04): మాడ్గుల మండలంలో గతకొన్ని రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలతో నల్లవారిపల్లి గ్రామం మీదుగా నడుస్తున్న ఆర్టీసి బస్సుల రాకపోకలు నిలిపివేశారు. 2023 జూలై5న అవురుపల్లి పిడబ్లుడి రోడ్డు నుండి నల్లవారిపల్లి వరకు కోట రూపాయల నిధులతో బిటిరోడ్డు మంజూరైనా నేటికి ఎలాంటి పనులు ప్రారంభించకపోవడంతో అవురుపల్లి నుండి నల్లవారిపల్లి వరకు అదేవిధంగా నల్లవారిపల్లి నుండి పిడబ్లుడి రోడ్డు పోచమ్మ ఆలయ సమీపం వరకు ఉన్న మట్టిరోడ్డు పూర్తిగా గోతులు, బురదమయంగా మారింది. దీంతో ఈ గ్రామం మీదుగా నడిపే ఈ గ్రామం మీదుగా ఆమనగల్లు నుండి జంగారెడ్డిపల్లి, ఆకుతోటపల్లి, అవురుపల్లి, మాడ్గుల, నర్సాయపల్లి, కొల్లురుపల్లి మీదుగా మాల్ వరకు నడుపుతున్న మహేశ్వరం ఆర్టీసి డిపోకు చెందిన బస్సులను రద్దుచేసి అవురుపల్లి మీదుగా మాల్‌కు తిరిగి అదే రూట్‌లో ఆమనగల్లుకు రాకపోకలు సాగిస్తున్నట్లు నల్లవారిపల్లి గ్రామస్థులు తెలిపారు. తమ గ్రామానికి బిటిరోడ్డు మంజూరై యేడాది గడుస్తున్నా నేటికి బిటి నిర్మాణ పనులు ప్రారంభించకపోవడంతో తమకు ఇబ్బందులు తప్పడం లేదని వారు వాపోయారు. కాగా నల్లవారిపల్లికి ఆర్టీసి బస్సులు నిలిపివేయడంతో ఆమనగల్లు, హైద్రాబాద్ వంటి దూర ప్రాంతాలలోని పాఠశాలలు, కళాశాలలకు వెళ్ళే నల్లవారిపల్లికి చెందిన విద్యార్థులు ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తుండగా ఈ గ్రామానికి చెందిన వృద్దులు, మహిళలు మొదలు ఆసుపత్రులకు వెళ్ళే రోగుల వరకు అత్యవసర పరిస్థితుల్లో కాలినడకకు సైతం వెనుకాడక ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా నల్లవారిపల్లి గ్రామానికి మంజూరైన బిటిరోడ్డు నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించేలా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక చొరవచూపాలని నల్లవారిపల్లి గ్రామస్థులు కోరుతున్నారు.

# మహనీయుడు సంత్ సేవాలాల్ మహరాజ్ : డాక్టర్ శివరాం నాయక్

## – ఆలయ నిర్మాణానికి రూ.6లక్షల విరాళం అంధజేత



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 04) : సంత్ సేవాలాల్ మహరాజ్ గొప్ప మహనీయుడని డాక్టర్ శివరాం నాయక్ అన్నారు. కొత్తూరు మండల పరిధిలోని ఖాజీగూడ తండాలో నిర్మించతలపెట్టిన శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ ఆలయ నిర్మాణం కోసం డాక్టర్ శివరాం నాయక్ ఆర్థోపెడిక్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ శివరాంనాయక్ తన వంతు సహాయంగా రూ.6లక్షలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహరాజ్ అని, హిందూ దర్మం గొప్పతనాన్ని, హిందూ భావజాలాన్ని తెలియపరిచిన మహోన్నత దైవం సేవాలాల్ మహరాజ్ అని ఆయన అన్నారు. అదేవిధంగా సేవాలాల్ మహరాజ్ తన పాటలు, రచనలు ద్వారా ప్రజలను జాగృతం చేయడానికి అనేక ప్రభోధాలను బోధించాడని, ముఖ్యంగా బంజారా జాతి ఔనత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింసా సిద్ధాంతానికి పునాదులు వేశారన్నారు. ఆ మహనీయుడు చూపిన ఆదర్శమార్గంలో మానవ శ్రేయస్సు కోసం మనందరం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆలయాల నిర్మాణాలతో ప్రజల్లో భక్తిభావం పెంపొందుతుందని వివరించారు. తన సొంత గ్రామంలో సంత్ సేవాలాల్ మహరాజ్ ఆలయ నిర్మాణానికి తన వంతు సహాయంగా విరాళం ఇచ్చే అదృష్టం రావడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన అన్నారు. అనంతరం తండావాసులు డాక్టర్ శివరాం నాయక్‌ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తండావాసులు రాందాస్, గోపాల్ నాయక్, కిషన్‌నాయక్, సోమ్లా నాయక్, శంకర్ నాయక్, దాసు నాయక్, రవి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే కృషి



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 04) : పట్టణంలోని క్రిస్టియన్‌కాలనీలో నెలకొన్న విద్యుత్ సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే వీర్లపలి శంకర్ శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా పట్టణంలోని 2, 16,18వార్డుల్లో పర్యటించిన సమయంలో కాలనీలో నెలకొన్న సమస్యలను కాలనీవాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీంతో వెంటనే స్పందించిన ఆయన విద్యుత్ సమస్య పరిష్కారానికి హామీ ఇచ్చారు. ఇందులో భాగంగానే రెండు ట్రాన్స్‌ఫార్మర్లతోపాటు 32విద్యుత్ స్తంభాలను కాలనీలో అమర్చేందుకు చర్యలు తీసుకున్నారు. ఇచ్చిన హామీని నెరవేర్చిన ఎమ్మెల్యేకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెంది తిరుపతి రెడ్డి, కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

## కంది పంటను పరిశీలించిన సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 04): మాడ్గుల మండలం అన్నెబోయిన్‌పల్లి, ఆర్కపల్లి గ్రామాలలో రంగారెడ్డి జిల్లా క్రీడ కృషి విజ్ఞాన కేంద్రం సహకారంతో సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పంపిణీ చేసిన టిడిఆర్‌జి–59 తెలంగాణ కంది రకం–3 విత్తనాలతో సాగుచేసిన కంది పంటను బుధవారం ప్రాజెక్టు మేనేజర్ గొల్లపెల్లి రత్నాకర్ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కంది సాగు పర్యవేక్షణలో భాగంగా క్షేత్ర సందర్శన చేసి రైతులకు సస్యరక్షణ పద్దతులు, ఎరువుల వాడకం తదితర విషయాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. క్రీడ కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఆయా గ్రామాలకు అందించిన సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు రామ్‌రెడ్డి, సత్తయ్య నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణమాస ముగింపు పూజలు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 4): శ్రావణమాస ముగింపు సందర్భంగా చేవెళ్ల గ్రామంలోని శివాలయంలో బుధవారం చేవెళ్ల భజన భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతియేడాది శ్రావణమాసం సందర్భంగా నెలరోజుల పాటు నియమనిష్టాలతో పూజ కార్యక్రమాలతో పాటు భజన కార్యక్రమాలు నిర్వహిస్తామని భజన భక్తులు తెలిపారు. శ్రావణమాసంలో పరమశివునికి పూజలు, అభిషేకాలతో పాటు ఉపవాస దీక్ష చేపడితే ఆరోగ్యం, అదృష్టం, అన్ని రంగాల్లో రాణిస్తారని పూజారి శ్రీపాద్ తెలిపారు. ఈకార్యక్రమంలో భజన భక్తులు భోజిరెడ్డి, జంగయ్య, నరోత్తంరెడ్డి, కృష్ణ, లక్ష్మారెడ్డి, వీరాచారి, మల్లారెడ్డి, పెంటయ్య, రమేష్, శ్రీనివాస్, మల్లేష్ తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి మాజీ సర్పంచ్ ఎల్.ఎన్.రెడ్డి భరోసా

కడ్తాల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 04):కడ్తాల్ గ్రామానికి చెందిన గొంగల్ల వెంకటమ్మ గతకొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మరణించింది. ఈ మేరకు విషయం తెలుసుకున్న కడ్తాల్ తాజా మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనర్సింహ్మారెడ్డి కడ్తాల్‌కు తీసుకొచ్చిన వెంకటమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.అనంతరం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట స్థానిక నాయకులు, గ్రామస్థులు ఉన్నారు.

# పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలి

**● మోమిన్ పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్**

మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 04)ః ఈ నెల 7 నుంచి ప్రారంభమయ్యే నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణేష్ నిమజ్జనం వరకు రాజకీయాల కతీతంగా కుల మతాలకతీతంగా అందరూ కలిసికట్టుగా పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలని మోమిన్ పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రాయల్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన శాంతి సంఘం సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇదే మాసంలో మొహమ్మద్ ప్రవక్త జన్మదినం మిలాద్ ఉన్ నబి కలిసి రావడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు.

ఈ రెండు పండుగలు హిందూ ముస్లిం సోదరులకు అతి పవిత్రమైన పండుగలు అని వీటిని ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని ఆయన సూచించారు. గణేష్ మండపాల దగ్గర ముందుగా అనుమతి తీసుకుని మండపాల ఆర్గనైజర్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షిత్ ఉండాలని ఆయన సూచించారు. మండలంలో ఎక్కడెక్కడ మండపాలు ఏర్పాటు చేస్తారు ముందుగా పోలీసుల రెవెన్యూ అధికారుల విద్యుత్ శాఖ అధికారుల అనుమతులు తీసుకోవాలని ఆయన సూచించారు నిమజ్జనం ప్రశాంతంగా జరిగే విధంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని వాటికి సరి అయిన ఏర్పాట్లు గ్రామపంచాయతీ కార్యదర్శులు రెవెన్యూ అధికారులు తీసుకోవాలని ఆయన సూచించారు హిందూ ముస్లిం భాయి భాయిగా ఉంటూ నిమజ్జనం రోజున



ముస్లింలు త్రాగునీటి వసతి కూల్ డ్రింక్ వంటి పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. మిలాద్ ఉన్ నబి రోజు కూడా హిందూ సోదరులు తమ వంతు సహకారం అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ సురేష్ కుమార్, ఎస్ఐ అరవింద్, ఆర్ఐ గోవర్ధన్ పంచాయతీ కార్యదర్శి స్వప్న, శాంతి సంఘం నాయకులు లక్ష్మారెడ్డి, సిరాజుద్దీన్ ,కాలేజ్ సుభాష్ గౌడ్, మహబూబ్ అలీ ఏ రాజ్ డాక్టర్ అసిఫ్ అలీ, బసవరాజ్, మాణయ్య, శ్రీనివాస్ రెడ్డి, అనుప్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు ఉత్సాహ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో కుక్క, పాము, తేలు కాటుకు వ్యాక్సినేషన్

**● ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**● జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పల్వాన్ కుమార్**



వికారాబాద్‌జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 04)ః జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు మరియు జిల్లా ఆసుపత్రిలో కుక్క కాటు, పాము కాటు మరియు తేలుకాటు వ్యాక్సిన్ అందుబాటులో ఉందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పల్వాన్ కుమార్ పేర్కొన్నారు. అవసరమైన వారికి వాక్సిన్ పూర్తి ఉచితంగా అందజేయబడుతుం దన్నారు. ఈ వ్యాక్సిన్ గురించి ప్రవేట్ ఆసుపత్రులకు వెళ్లకుండా పూర్తి ఉచితంగా ప్రభుత్వ ఆసుపత్రిలో వేసుకోగలరని జిల్లా ప్రజలకు మనవి. కుక్క కాటు తేలుకాటు పాముకాటుకు గురి అయినవారు ఎలాంటి మూఢనమ్మకాలను నమ్మకుండా ఖచ్చితంగా వ్యాక్సిన్ వేసుకోవాలని జిల్లా ప్రజలకు మనవి రక్తపోటు, మధుమేహము మందులు కూడా అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా అందచేయబడుతాయన్యనారు. కావున ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులలో లభించే అన్ని రకాల సౌకర్యాలను వినియోగించుకోవాలన్నారు.

# గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**ఎస్ఐ ఆనంద్ కుమార్**

దోమ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 04)ః గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్ఐ ఆనంద్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశానుసారం పరిగి డిఎస్పీ, సిఐ సూచనల మేరకు బుధవారం పరిగి నియోజకవర్గం దోమ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో గణేష్ ఉత్సవ నిర్వాహకులతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు శాంతి యుతంగా జరుపుకోవాలని, ప్రజలకు ఇబ్బందులు కలుగకుం డా చూడాలని అన్నారు. గణేష్ మండప నిర్వాహకులు విగ్రహాలు ఏర్పాటు చేసే ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండపాలు రోడ్డు మీద ఏర్పాటు చేయ కూడదన్నారు. గణేష్ మండపాల సమాచారాన్ని సంబంధిత పోలీస్ అధికారులకు తప్పకుండా తెలియచేయాలన్నారు. ప్రతీ మండపం వద్ద పాయింట్స్ బుక్స్ ఏర్పాటు చేయాలని, పోలీస్ అధికారులు, బ్లూ కోల్ట్స్ సిబ్బంది తరచూ తనిఖీ చేస్తారని అన్నారు. మంటపాల దగ్గర రాత్రి సమయాల్లో ఎవరో ఒకరు కచ్చితంగా ఉండలని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మండపాల వద్ద అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే మండప నిర్వహకులదే పూర్తి బాధ్యత



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ ఆనంద్ కుమార్

వహించాలన్నారు. వినాయక చవితి నుంచి నిమజ్జనం వరకు పూర్తి బాధ్యతలను నిర్వాహకులు తీసుకోవాలని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పట్ల కఠి నంగా వ్యవహరిస్తామని తెలిపారు. అదే విధంగా చిన్న పిల్లలను నిమజ్జనం సమ యంలో నీటి వద్దకు రాకుండా చూసుకోవాలన్నారు. గణేష్ నిమజ్జనం చీకట్లో కాకుండా వెలుతురు ఉండే సమయంలోనే చేసుకుంటే మంచిదన్నారు. ఈ సమా వేశంలో ఎఎస్ఐ సూర్యనారాయణ చారి,భీమ్ రెడ్డి,నర్సింలు, పోలీసు సిబ్బంది, ఆయా గ్రామాల పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# 12 మెడికల్ ఆఫీసర్ పోస్టులకు ధరఖాస్తులు ఆహ్వానం

**● జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పల్వాన్ కుమార్**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 04)ః
జిల్లాలో ఖాళీగా ఉన్న 12 మెడికల్ ఆఫీసర్ పోస్టులను కాంట్రాక్టు ప్రాతిపదికన వాక్ ఇన్ ఇంటర్వ్యూ ద్వారా భర్తీ చేయుటకు రేపు ఉదయం 10. 30 గంటలనుండి సాయంత్రం 4 గంటల వరకు జిల్లా కలెక్టర్‌కార్యాలయం వికారాబాద్ లోని మీటింగ్ హాల్ నందు వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహించబడునని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పల్వాన్ కుమార్ పేర్కొన్నారు. అర్హత గల అభ్యర్థులు అన్ని ఒరిజినల్ డాక్యుమెంట్స్ తో పైన చూపబడిన సమయంలోపల హాజరు కావాలన్నారు. పోస్ట్ వివరాలు : మెడికల్ ఆఫీసర్ ఖాళీల సంఖ్య : 12 విద్యార్హత: ఎంబిబిఎస్ తెలంగాణ మెడికల్ కౌన్సిల్లో తప్పనిసరిగా నమోదు అయి ఉండాలన్నారు. అర్హత గల అభ్యర్థులు పైన సూచించిన తేదీ, సమయము స్థలములో వాక్ ఇన్ ఇంటర్వ్యూకు హాజరు కాగలరు.

# ఓటరు జాబితాను పూర్తి చేయాలి



దోమ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 04)ః
దోమ మండల పరిషత్ కార్యాలయంలో అందరు పంచాయతీ కార్యదర్శులకు, బిఎల్‌ఓలకు అసెంబ్లీ వారిగా ఉన్న లిస్టును గ్రామపంచాయతీ వారిగా ఓటర్ల జాబితాను త్వరిత గతిన పూర్తి చేయుటకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎచ్. మహేష్ బాబు తగు సూచనలు ఇచ్చారు. ఇంటింటి సర్వే జనవరి 2025 నాటికి 18 సంవత్సరాలు వచ్చేవారికి వారు మీ గ్రామాలలో ఉన్నటువంటి బిఎల్‌ఓల దగ్గరికి వెళ్లి ఫార్మ్ నంబర్ 6 నింపవలెను అడ్రస్ లో మార్పులు ఉన్నచో ఫార్మ్ ఎనిమిది పూరించి సంబంధిత బిఎన్‌ఓ లకు ఈనెల 17 వరకు సమర్పించవలసి ఉన్నది. ప్రతి గ్రామంలో వారిగా ఇంటింటికి తిరిగి జాబితాలో తప్పులు లేకుండ సరి చేయగలరని తాసిల్దార్ పురుషోత్తం, ఎంపీడీవో మహేష్ బాబు తగు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల పంచాయతీ అధికారి సోమలింగం, ఏపీఓ దస్తయ్య, పంచాయతీరాజ్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది. గ్రామపంచాయతీ నుండి వచ్చిన పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లులు శ్రీనివాస్, బాలయ్య, నారాయణరెడ్డి, వీరేంద్రబాబు, ఫీల్డ్ అసిస్టెంట్లు, బి ఎల్ ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహార లోపాలను తగ్గించాలి

**● ఐసిడిఎస్ సూపర్వైజర్ ధనలక్ష్మి**



పోషక విలువలపై గర్భిణీలకు అవగాహన కల్పిస్తున్న ఐసిడిఎస్ సూపర్వైజర్ ధనలక్ష్మి

కోట్ పల్లి మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 04)ః తల్లి బిడ్డల్లో పోషకాహార లోపాలను తగ్గించవలసిన అవసరం చాలా ఉందని ఐసిడిఎస్ సూపర్వైజర్ ధనలక్ష్మి తెలిపారు. బుధవారం కోటపల్లి మండలంలోని రాంపూర్ గ్రామంలో పోషక మాసోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పోషకాహారం పై గర్భిణీలు బాలింతలకు అవగాహన కల్పించారు. తీవ్ర లోప పోషణ ఉన్న చిన్నారులకు గుర్తించి తగు సూచనలు అందించారు. చిన్నారుల బరువు, ఆకలి పరీక్ష లను పరీక్షించారు. మాతా, శిశు సంపూర్ణ ఆరోగ్య రక్షణే లక్ష్యంగా రాష్ట్ర సర్కారు ముందు కెళ్తోందనీ. ఇందుకోసం యేటా పోషణ్ అభియాన్ పేరిట మాసోత్స వాలను నిర్వహిస్తున్నది. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ మొదటి వారం నుంచి చివరి వారం వరకు పోషణ మాస కార్యక్రమం నిర్వహించి గర్భిణీ, బాలింతలకు, పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలి అప్పుడు పుట్టే బిడ్డ ఎదిగే శిశువు సంపూర్ణ ఆరోగ్యం తో ఉంటారని ఆమె అన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు సూర్య కళ, వినోద, ఏఎన్ఎం అంజలి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు పీస్ కమిటి మీటింగ్

**● వికారాబాద్ పట్టణ సీఐ నాగరాజు**



వికారాబాద్ మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 04)ః వినాయక మండపాల నిర్వాహకులతో, హిందూ ఉత్సవ కమిటీ పెద్దలు, ముస్లిం కమిటీ, క్రిస్టియన్ కమిటీఇతరులతో పీస్ కమిటీ మీటింగ్ నిర్వహించ డం జరుగుతుందని వికారాబాద్ పట్టణ సీఐ నాగరాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఎస్పీ నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొంటారన్నారు. గణేష్ మండపాల నిర్వాహకులు, హిందూ, ముస్లిం, క్రిస్టియన్ మత పెద్దలు, ప్రింట్ - ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు అందరూ సకాలం పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

## రవాణా సౌకర్యం ఏర్పాటు చేసి మరమ్మత్తులు చేయించాలి

**● కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటయ్య గౌడ్**



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 04)ః చౌడపూర్ మండ ల పరిధిలోని లింగంపల్లి గ్రామం నుండి గాలిగూడెం, షాద్ నగర్ పోయే రోడ్డు గత మూడు రోజులు గా కురిసిన అకాల వర్షానికి పూర్తిగా దెబ్బ తినడం జరిగిందని చౌడపూర్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటయ్య గౌడ్ అన్నారు. బుధవారం సంఘటన స్థలాన్ని పరిశీలించి ఆయన మాట్లాడుతూ... ప్రయా ణికులకు ఇబ్బంది లేకుండా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు.

# వర్షం వచ్చిందంటే బిక్కుబిక్కు మని భయం పోయింది

★కాలనీవాసుల సమస్యలను తీర్చిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి చిత్రపటానికి పాలభిషేకం

★ మాజీ మంత్రికి కాలనీవాసులు తరపున స్థానిక కార్పొరేటర్ లిక్కీ మమత కృష్ణారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు



బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 04): ఎస్ ఎన్ డి పి నాలాలకు శాశ్వత పరిష్కారం చూపిన మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి చిత్రపటానికి పాలభిషేకం చేశారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో శివ నారాయణపురం, సాయి ప్రభు, సాయి టౌన్షిప్, సాయిరాం కాలనీవాసులు దశాబ్దాల కాలంగా అనగా సుమారు 20 సంవత్సరాల నుండి భారీ వర్షాలు వచ్చినప్పుడు వరద ముంపునకు గురై ఆస్తి నష్టం తో పాటు అనేక ప్రమాదాలు జరిగాయని 22వ డివిజన్ కార్పొరేటర్ లిక్కీ మమతా కృష్ణారెడ్డి తెలిపారు. ఆమె బుధవారం నాడు పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేస్తూ గత 20 సంవత్సరాల నుండి ఈ కాలనీలో విపరీతమైన నష్టాలు జరిగాయని ఇటీవల కురిసిన వర్షాలతో వరదల కారణంగా లోతట్టు ప్రాంతమైన శివ నారాయణపురం, సాయి ప్రభు, కాలనీలో నివాసం ఉండే ఇల్లు దాదాపు 15 వరకు కాంపౌండ్ వాల్సు కూలిపోవడం జరిగేదన్నారు. అదేవిధంగా వాహనాలు కొట్టకపోవడం నిత్యవసర వస్తువులతో పాటు ఇళ్లలోని సామగ్రి పాడవడం జరిగిందని పేర్కొన్నారు. ఈ పరిస్థితులను స్వయంగా పరిశీలించిన మహేశ్వరం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి 2020లో నష్టపోయిన 22వ డివిజన్ల 333 కుటుంబాలకు ఇంటికి పదివేల చొప్పున రాష్ట్ర ప్రభుత్వంతో ఇప్పించడం జరిగిందని అన్నారు. మళ్లీ 2022లో వరదలు రావడం వల్ల దీనికి శాశ్వత పరిష్కారం చూపాలని గత ప్రభుత్వ సహకారంతో ఎస్ ఎన్ డి పి నాలా కోసం 62 కోట్లతో బడంగ్పేట్ మున్సిపాలిటీలో శంకుస్థాపన చేయడం జరిగిందని ఇందులో భాగంగా శివ నారాయణపురం కాలనీలో వెంకటేశ్వర స్వామి టెంపుల్ నుండి కృష్ణవేణి పాఠశాల వరకు సాయి ప్రభువు కాలనీ నుండి కృష్ణవేణి స్కూల్ మెయిన్ రోడ్డు వరకు నిర్మించి శాశ్వత పరిష్కారం పూర్తి చేయడం జరిగిందినీ అన్నారు. దీనితో గతంలో వర్షం వచ్చిందంటే బిక్కుబిక్కుమని భయంతో జీవించే వారిని ఇప్పుడు కురిసిన భారీ వర్షాలకు నాల నిర్మాణం పూర్తి కావడం వల్ల రోడ్లపై నీరు పారడం లేదని గతంలో నెలల తరబడి రోడ్లపై నీరు ప్రవహించేదని తెలిపారు. ఇప్పుడు ఈ సమస్య పూర్తిగా లేనందున ప్రజలు కాలనీవాసులు సబితా ఇంద్రారెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి కాలనీవాసుల తరపున స్థానిక కార్పొరేటర్ లిక్కి మమతా కృష్ణారెడ్డి కృతజ్ఞతలతో స్వీట్లు పంచుకోవడం జరిగింది. 22వ డివిజన్ ప్రజలు కాలనీవాసుల తరపున కార్పొరేటర్ సబితా ఇంద్రారెడ్డి కి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు డివిజన్ల కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవకమిటీలన్ని ప్రభుత్వ నిబంధనలు పాటించాలి : పీస్ కమిటి సమావేశంలో శంషాబాద్ డిసిపి రాజేష్





ఆమనగల్లు, మేజర్న్యూస్ (సెప్టెంబర్ 04): గణేష్ ఉత్సవకమిటీలన్ని విధిగా ప్రభుత్వ నిబంధనలు పాటించాలని శంషాబాద్ డిప్యూటి కమీషనర్ ఆఫ్ పోలీస్ రాజేష్ అన్నారు. గణేష్ నవరాత్రోత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసుశాఖ చేపట్టే చర్యలకు ప్రజలు, గణేష్ ఉత్సవకమిటీలు సహకరించాలని ఆయన పేర్కొన్నారు. ఆమనగల్లు పట్టణ సమీపంలోని శ్రీలక్ష్మి గార్డెన్లో బుధవారం సి.ఐ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో పీస్ కమిటి సమావేశం ఏర్పాటుచేశారు. ఈసమావేశానికి శంషాబాద్ డిసిపి రాజేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ నవరాత్రోత్సవాలను ప్రజలంతా కలసిమెలిసి శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. పండుగల నిర్వహణ భక్తి భావాన్ని పెంపొందించేలా ఉండాలని, వినాయక మంటపాల ఏర్పాటుకు ఉత్సవకమిటిలు విధిగా ఆన్లైన్లో వివరాలు నమోదు చేసుకొన పోలీసుల అనుమతి పొందాలని సూచించారు. నవరాత్రోత్సవాలతో పాటు నమర్జనం రోజున డీజే సౌండ్ సిస్టమ్కు అనుమతి లేదని డిసిపి వివరించారు. వర్షాలకు నిండిన చెరువులు, కుంటల వద్ద నిమజ్జనం సందర్భంగా ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా మండప నిర్వాహకులు తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ సమావేశంలో తహసిల్దార్ లలిత, ఎంపిడిఓ కుసుమమాధురి, మున్సిపల్ కమిషనర్ వసంత, ఏఎస్ఐలు బాల్రెడ్డి, సీతారాంరెడ్డి, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు పాపిశెట్టి రాము, పోలీస్ సిబ్బంది, వివిధ పార్టీల నాయకులు, పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలు, తాండాల గణేష్ ఉత్సవకమిటీల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నార్సింగి మార్కెట్లో వ్యర్థాల నివారణకు చర్యలు తీసుకోవాలి

– నార్సింగి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జల్లి వెంకటేష్ ముదిరాజ్





గండిపేట్, మేజర్న్యూస్ (సెప్టెంబర్ 04) : నార్సింగి మార్కెట్లో పశువుల వ్యర్థాల కారణంగా దోమలు వృద్ధి చెంది పరిసర ప్రాంతాల్లో దోమల వృద్ధి పెరిగి విషజ్వరాల భారీన పడుతున్నారని నార్సింగి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జల్లి వెంకటేష్ ముదిరాజ్ అన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. నార్సింగి మార్కెట్లోని కొంత మంది అక్రమంగా పశువులను షెడ్లలో ఉంచి చుట్టుపక్కల నివసించే ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని మండిపడ్డారు. నార్సింగి పశువుల మార్కెట్లో రోజువారిగా పశువులను ఎప్పటికప్పుడు క్రయవిక్రయాలు జరిపి వ్యాపారస్తులు వెళ్లిపోతుంటారని అన్నారు. అలా కాకుండా కొంత మంది అక్రమార్కులు ఖాళీగా ఉన్న షెడ్లలో పవువులను పెట్టజ పాల వ్యాపారం చేస్తున్నారని, అలాంటి వారిపై నార్సింగి మార్కెట్ కమిటీ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. నివాసాల మధ్యలో మార్కెట్ షెడ్లలో పాల వ్యాపారం చేయడంతో పశువుల నుంచి వ్యర్థాల కారణంగా ఈ ప్రాంతంలో విపరీతమైన దోమలు విజృంభిస్తున్నాయని అన్నారు. దోమల కారణంగా చుట్టుపక్కల ప్రాంతాల వారు ప్రతి ఇంట్లో విషజ్వరాల భారీన పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. కొంత మంది డెంగ్యూ, మలేరియా భారీన పడి ప్రాణాపాయస్థితికి వచ్చారని తెలిపారు. నార్సింగి మున్సిపాలిటీ అధికారులు మార్కెట్ కమిటీ అధికారులు స్పందించి అక్రమంగా పశువులను ఉంచుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని, పశువుల వ్యర్థాలను వెంటనే శుభ్రం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఉపాధ్యాయులను తొలగించి విద్యార్థులకు విద్యను ఎలా బోధిస్తారు

ఎమ్మార్పిస్ సీనియర్ నాయకుడు ఆనేగాళ్ళ ఆనంద్



కొందుర్గు, మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 04 ) : అర కోరగా ఉన్న ఉపాధ్యాయులను తొలగించి ఎస్సీ గురుకులాల్లో విద్యాబోధన ఎలా చేస్తారంటూ ఆనేగాళ్ళ ఆనంద్ అన్నారు. బుధవారం కొందుర్గు మండల కేంద్రంలోని గురుకుల పాఠశాల వద్ద పలువురు నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆనంద్మ మాట్లాడుతూ... పూర్తి స్థాయిలో సోషల్ వెల్ఫేర్ లెక్చర్ల బదిలీలు జరగలేదని ఉన్న ఫ్యాకల్టీలను తొలగిస్తే విద్యార్థుల భవిష్యత్తు అందకారంగా మారే అవకాశం ఉందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందకపోవడమే కారణంగా, వసతి సరిగా లేదంటూ అందోళన వ్యక్తం చేశారు. విద్య శాఖ మంత్రి లేకుండా తెలంగాణ ప్రభుత్వ పాలన కొనసాగిస్తుందని గురుకుల కార్యదర్శి అలుగు వర్షిని ఇచ్చిన జివో వెంటనే వెనక్కి తీసుకోవాలంటూ ఆమేను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ గురుకుల విద్య సంస్థలను నిర్వీర్యం చేసే కుట్రలను మానుకోవాలి. ఈ విషయంపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలి. ఉన్న ఉపాధ్యాయులను తొలగిస్తే చదువుల ఎలా సాగడం పూర్తిస్థాయిలో సోషల్ వెల్ఫేర్లో లెక్చరల్ నియామకం జరగలేదు అయిన ఉన్న ఫ్యాకల్టిని తొలగిస్తానంటే విద్యార్థుల భవిష్యత్తు ఏం కావాలి. ఇప్పటికే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదు. నాణ్యమైన సదుపాయాలు, బోజన వసతి లేదు. ఇప్పటికే విద్యశాఖ మంత్రి లేకుండా కొనసాగుసుకతన్నారని తెలిపారు. ఈ ఆందోళన కార్యక్రమంలో తొండపల్లి దర్శన్,రాజు, బోయ ప్రశాంత్ ,మక్తల్ ఆనంద్,వెంకటేష్ ,దుర్గని శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## కళాశాలను అభివృద్ధిలో అగ్రభాగాన నిలబెడదాం



షాద్నగర్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 04): గురు పూజోత్సవాన్ని పురస్కరించుకొని షాద్నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను సకల హంగులతో అభివృద్ధి చేసి అగ్రభాగాన నిలబెట్టుకునేందుకు అందరం కలిసి నడుద్దామని కాంగ్రెస్పార్టీ నేతలు చెంది తిరుపతిరెడ్డి, చల్లా శ్రీకాంత్రెడ్డి, బాల్రాజ్గౌడ్లు పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఉదయం 9గంటలకు నిర్వహించే కార్యక్రమంలో మేధావులు, దాతలు, ప్రజలు పాల్గొని తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలని కోరారు. కళాశాలను అభివృద్ధిలో అగ్రభాగాన నిలబెడదామని, అందుకు కావాల్సిన సలహాలు, సూచనలతోపాటు ఆర్థిక విరాళాన్ని అందజేసే కార్యక్రమం ఉంటుందని, ప్రజలు ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పురుశోత్తంరెడ్డి, లింగారెడ్డిగూడ అశోక్, రాయికల్ శ్రీను, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## పలు డివిజన్లో సీసీ రోడ్ల పనులను ప్రారంభించిన మేయర్ పారిజాత



బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 04): అల్మాస్గూడ పాత గ్రామంలో సిసి రోడ్డు, గ్రీన్ రిచ్ కాలనీలో సిసి రోడ్లు పనులను బుధవారం మేయర్ ప్రారంభించారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రెండవ డివిజన్ కార్పొరేటర్ జెనిగా పద్మ ఐలయ్య ఆధ్వర్యంలో అల్మాస్గూడ పాత గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణ పనులను, అదేవిధంగా 31వ డివిషన్లో గ్రీన్ రిచ్ కాలనీలో సిసి రోడ్లు నిర్మాణ పనులను కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి బుధవారం ప్రారంభించారు. రోడ్డు పనులలో నాణ్యత ప్రమాణాలు ఉండేటట్లు అధికారులకు సూచించారు. తర్వగతిగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో డి ఈ జ్యోతి రెడ్డి, కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్ రెడ్డి, ఏ ఈ ఈ వినీల్ కుమార్ గౌడ్, బిక్కు నాయక్,నాయకులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, నవారు మల్లారెడ్డి, కుంకే నాగేందర్ గౌడ్, దిండు శ్రీనివాస్ గౌడ్, కాలనీ కమిటీ సభ్యులు, రమాకాంత్, మోహన్ కృష్ణ, రవీందర్ రెడ్డి, కార్పొరేషన్ సిబ్బంది కాలనీవాసులు పాల్గొన్నారు.

# విద్య, ఉద్యోగాల కోసం నిరుద్యోగ యువతకు చేయూత

**● వాట్సప్ గ్రూపుల ఏర్పాటుతో ప్రధానోపాధ్యాయుడి సేవలు ● జాబ్ ఆస్పిరెంట్స్, ఎడ్యూకేషన్ హబ్ వాట్సప్ గ్రూపుతో విద్య, ఉద్యోగాల సమాచారం ● ఫేస్‌బుక్‌లో ఎడ్యూకేషన్‌కు సంబంధించిన సమాచారం, సందేశాలు**

కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 4): కొడంగల్ మండల పరిధిలోని హుసేన్‌పూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఇల్లూరి క్రాంతికుమార్ విద్య, ఉద్యోగాల కోసం జాబ్ ఆస్పిరెంట్స్, ఎడ్యూకేషన్ హబ్ వాట్సప్ గ్రూపుల ఏర్పాటుతో నిరుద్యోగ యువత, విద్యార్థులకు చేయూతను అందిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వర్తిస్తూ ప్రతీ రోజు తన తీరిక సమయంలో సోషల్ మీడియాలో నిరుద్యోగులకు కొంత సమయాన్ని కేటాయిస్తూ వివిధ పోటీ పరీక్షలు, ఉద్యోగాల నోటిఫికేషన్‌ల వివరాలను ఎప్పటికప్పుడు అందిస్తున్నారు. అర్హత, నైపుణ్యం ఉన్నా..ఏ నోటిఫికేషన్ ఎప్పుడు విడుదల అవుతుందో తెలియకపోవడంతో నిరుద్యోగ యువత ఆందోళనకు గురవుతున్నారు. ఈ క్రమంలో వాట్సప్ గ్రూపులను క్రియేట్ చేసి వారికి తన వంతు సహకారం అందిస్తున్నారు. ఉద్యోగ సమాచారం విషయంలో సరైన వివరాలు తెలియకపోవడం, సోషల్ మీడియాలో వచ్చే సందేశాలు పాటించాలో..? లేదో...? అని తికమకపడే యువత ఇబ్బందులను దూరం చేస్తున్నారు. ఈ గ్రూపుల్లో విద్య, ఉద్యోగ సమాచారం పోస్టు చేస్తున్నారు. అందులో సాధారణ మెసేజ్‌లకు తావు ఉండదు. యువతకు ప్రామాణిక సమాచారం అందించడం, సందేహాలను నివృత్తి చేసేందుకు తాను వాట్సప్ గ్రూపును క్రియేట్ చేసినట్లు తెలిపారు. 2017, అక్టోబర్ 24న జాబ్ ఏఎస్‌పీ ఐఆర్ఏఎస్‌టీఎస్ పేరుతో వాట్సప్ గ్రూపును క్రియేట్ చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు వాట్సప్ గ్రూపుల్లో 500 మందికిపైగా చేరినట్లు ఆయన పేర్కొన్నారు. గ్రూపులో వివిధ ప్రైవేట్, ప్రభుత్వ ఉద్యోగాల నోటిఫికేషన్లు, ఉన్నత విద్యావకాశాలు, కోచింగ్ సెంటర్ల వివరాలు, విద్యావకాశాలు, అవసరమ్యే మెటిరియల్‌తో పాటు అవి లభించే ప్రాంతాలు, పోటీ పరీక్షల ప్రకటనలు, ఫలితాల సమాచారాన్ని ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేస్తున్నారు. ఎవరైనా గ్రూపులో చేరాలనుకుంటే 9912386643 సెల్ నెంబర్‌కు కాల్ చేయాలని ఆయన కోరారు. ఎవరి దగ్గర రుసుం తీసుకోకుండా ఉచితంగా సేవలందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.



క్రాంతికుమార్ క్రియేట్ చేసిన జాబ్ అస్పిరెంట్స్, ఎడ్యూకేషన్ హబ్ వాట్సప్ గ్రూపు

**నిరుద్యోగ యువతకు చేయూత**

**: ఇల్లూరి క్రాంతికుమార్, ప్రధానోపాధ్యాయుడు**



నిరుద్యోగ యువతకు ఉద్యోగ సమాచారం అందించాలనే ఉద్దేశంతో వాట్సప్ గ్రూపును క్రియేట్ చేశాను, ఇప్పటి వరకు గ్రూపుల్లో 1000కిపైగా సభ్యులు చేరారు. ఉన్నత విద్యాభ్యాసం, ఇతర సమాచారాన్ని గ్రూపు సభ్యులకు ఎప్పటికప్పుడు అందిస్తున్నాను. ప్రభుత్వం విడుదల చేసే నోటిఫికేషన్‌ల వివరాలను పోస్టు చేస్తున్నాను. పోటీ పరీక్షలకు ఉపయోగపడే విధంగా నిరుద్యోగ యువతకు అవగాహన, సందేహాలను నివృత్తి చేస్తున్నాను. నిరుద్యోగ యువత, విద్యార్థులకు ఈ గ్రూపు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

# శ్రీ ప్రసన్న ఆంజనేయ దేవాలయంలో శ్రావణ మాస భజన ముగింపు కార్యక్రమం

**● పాల్గొన్న తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, చెంగోల్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రాము**



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 04)ః తాండూరు మండల పరిధిలోని చెంగల్ గ్రామంలో వెలిసిన శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయంలో శ్రావణ మాస భజన భజన ముగింపు కార్యక్రమం నిర్వహించారు. భజన మండలి కమిటీ, ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథులుగా తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి పాల్గొన్నారు. పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన ఆలయ అభివృద్ధికి నా వంతు సహాయక సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. ఆ భగవంతుడి దీవెనలతో రైతులు ఎల్లవేళలా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలనికోరుతూ, రైతుల అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. భక్తిశ్రద్ధలతో భగవంతుని ప్రార్థించాలని తెలిపారు. ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని వెల్లడించారు తర్వాత జరిగిన కార్యక్రమంలో చే గో ల్ గ్రామ యువ నాయకులు రాము, భజన మండలి సభ్యుల ఆహ్వానం మేరకు వచ్చిన కరణ్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ రవి గౌడ్ ,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్, డైరెక్టర్లు ఉదయ్ భాస్కర్ రెడ్డి , తులసీరాం రాథోడ్, రామలింగేశ్వర దేవాలయం మాజీ చైర్మన్ ప్రవీణ్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాందాస్ ,కాంగ్రెస్ యువ నాయకులు అనిల్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, ఏఎస్ఐ పవన్ కుమార్ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ కమిటీ సభ్యులు శ్రీ భావనోళ్ళ హన్మయ్య, గానేకరి నారాయణ రెడ్డి, జయంత్, నర్సింలు శాలువాలతో సన్మానించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



# పిఆర్టియు టీఎస్ నూతన కార్యవర్గం ఎన్నిక


పిఆర్‌టియుటిఎస్ నూతన కార్యవర్గం ఎన్నికైన సభ్యులు

కోటపల్లి మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 04)ః మండల పరిధిలోని రామాపూర్ ఎంపీపీ ఎస్ పాఠశాలలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పిఆర్టియు టీఎస్ జిల్లా అధ్యక్షులు కడియాల చంద్ర శేఖర్, అమర్నాథ్, కోటపల్లి మండల విద్యాధికారి చంద్రప్ప, తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీ వో డానియల్‌లు హాజరయ్యారు.

ఈ సర్వసభ్య సమావేశంలో మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా విశ్వేశ్వర్ పంతులు, ప్రధాన కార్యదర్శిగా రామకృష్ణ గౌడ్, గౌరవ అధ్యక్షులుగా చంద్రశేఖర్, అసోసియేట్ అధ్యక్షులుగా వెంకట్ రెడ్డి, మహిళా కార్యదర్శిగా మల్లేశ్వరి, మండల కార్యదర్శిగా నవీన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శారద, మొయినుద్దీన్, అరుణ్ కుమార్, మండల కార్యదర్శి ఉదయ్ కిరణ్, సంఘం సీనియర్ సభ్యులు వేణుగోపాల్, మల్లికార్జున్, మండల ప్రాథమిక సభ్యులు తదితరులు ఉన్నారు.

# మట్టి గణపతులను పూజించాలి

**● జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అదికారి కుంభం ఉప్పేందర్**


మట్టి ఘనపతిని తయ్యారు చేస్తున్న దృశ్యం.

వికారాబాద్‌జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 04)ః వికారాబాద్ జిల్లా లోని కుమ్మరి కులవృత్తుల వారిని ప్రోత్సహించడానికి పర్యావరణనాన్ని పరిరక్షించడానికి మట్టి గణపతులను పూజించాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అదికారి కుంభం ఉప్పెందర్ ఒక ప్రకటనలో తెలిపారు. వికారాబాద్ జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి కార్యాలయం నుండి శిక్షణ పొందిన కుమ్మరుల వద్ద నుండి మట్టి గణపతులు విక్రయించాలని తెలియ జేశారు.మట్టి గణపతులు కావలసిన వారు వీరిని సంప్రదించగలరు వికారాబాద్ నియోజక వర్గం లో కుమ్మరి అంజిలయ్య ఫోన్ నెంబర్. 9966466982, పరిగి నియోజక వర్గంలో కుమ్మరి గౌరీ శంకర్ ఫోన్ నెంబర్ 9676038986 , తాండూర్ నియోజక వర్గంలో కుమ్మరి శ్రీశైలం ఫోన్ నెంబర్. 9640518846, మరియు కోడంగల్ నియోజక వర్గంలో కుమ్మరి అంజిలయ్య ఫోన్ నెంబర్ 9391645200. వికారాబాద్ జిల్లా కలెక్టర్ గారు ప్లాస్టర్ అఫ్ పారిస్‌ని నిర్మూలించడానికి చర్యలు చేపడుతున్నామని మట్టి గణపతులను పూజించాలని రెవిన్యూ డివిజినల్ ఆఫీసర్స్,మున్సిపల్ కమిషనర్లులను తహిసిల్దార్లను, యం.పి.డి.ఓ లను యువజన సంఘాలను కోరారు.

# తండాను ప్రత్యేక గ్రామ పంచాయతీగా చేయాలి ఎంపిడిఓ మహేష్ బాబుకు వినతి పత్రం



దోమ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 04)ః తండాను ప్రత్యేక గ్రామ పంచాయతీ చేయాలని కోరుతూ మండల అభివృద్ధి అధికారికి మహేష్ బాబు కి దోమ మండల పరిధిలోని ఊటు పల్లి తండా వాసులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...తండాలను అనుబంధ గ్రామాలుగా ఉంచడం వలన తండాలు అభివృద్ధిలో కుంటుపడుతున్నాయని,తద్వారా తండాల్లో తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని అన్నారు.తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయడం వలన రాజకీయంగా అవకాశాలు అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉప సర్పంచ్ గోపాల్,వినోద్,శివ, సురేష్,రాజేందర్, రాజు, గణేష్, సంతోష్,శంకర్,మోహన్ తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 04)కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. బుధవారం చౌడపూర్ మండల పరిధిలోని మందిపాల్ గ్రామంలో సాలె పెంటయ్య అనారోగ్యంతో బాధపడుతున్నాడని స్థానిక నాయకులు ద్వారా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి బాధితుని పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మఠం రాజశేఖర్, చిన్నయ్య, వెంకటయ్య, నాబి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన సబితాఇంద్రారెడ్డి





మహేశ్వరం,మేజర్‌న్యూస్(సెప్టెంబరు 04): సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం లబ్దిదారులకు మాజీ మంత్రి ,ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి పంపిణీ చేశారు . ఈ సందర్భంగా సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి అందేవిధంగా చూడాలని అన్నారు. గత సంవత్సరం నుండి పెండింగ్‌లో ఉన్న 96 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను అందజేశారు.అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలను సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనంను, వసతులనుపరిశీలించారు.చిన్న చిన్న సమస్యలను ప్రధానోపాధ్యాయులు సబితాఇంద్రారెడ్డికి వివరించారు. అనంతరం మండల కేంద్రంలో సామాజిక ఆరోగ్య కేందాన్ని సందర్శించారు.ఒపి పేషంట్లుతో మాట్లాడారు. వర్షాభావ ప్రభావం వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వైరల్ జ్వరలు వచ్చే ప్రమాదం ఉంది, ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శైలాజారెడ్డి, అసుపత్రి సుపరింటేడ్ అమీర్ సిద్దిఖ్ , నాయకులు పోతర్ల అంబయ్య యాదవ్, మునగాపాటి నవీన్,పాండు యాదవ్,వెంకటేశ్వర్‌రెడ్డి,మనోహర్, మాజీ సర్పంచ్ సాలి వీరా నాయక్, ఎంఎ సమీర్, ప్రభాకర్, బాలయ్య, శ్రీనివాస్ మోతీలాల్, పోతుల నర్సింగ్ పటేల్,తదితరులు పాల్గొన్నారు.

# శాంతి యూత వాతావరణంలో వినాయక చవితి వేడుకలను జరుపుకోవాలి

★ శాంతి భద్రతల కు ఆటంకాలు కల్పిస్తే చర్యలు తప్పవు ★ వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి వెల్లడి




తాండూరు మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 04)ః వినాయక చవితి వేడుకలను శాంతి యుత వాతావరణంలో ఘనంగా జరుపుకోవాలని వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి పేర్కొన్నారు. తాండూరు పట్టణ సమీపంలోని హైదరాబాద్ రోడ్ మార్గంలో ఉన్న దుర్గా గ్రాండ్ హోటల్‌లో బుదవారం నాడు శాంతి కమిటి ముఖ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంకు ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నీ రకాల అనుమతులు తీసుకొని వినాయక విగ్రహాలను ప్రతిష్ట న చేసుకోవాలి అని ఆయన చెప్పారు. శాంతి భద్రతల కు ఎవరైనా ఆటంకాలు కల్పిస్తే చర్యలు తప్పవు అని ఆయన అన్నారు హిందూ ఉత్సవ కమిటీ ప్రతినిధులు ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అని అన్నారు. అవసరం ఉన్నా ప్రాంతాలలో తగిన మేరకు పోలీస్ బందో బస్తు ఏర్పాటు చేయడం జరుగుతుంది అని చెప్పారు. అనవసరమైన పుకార్లను నమ్మవద్దని అని అన్నారు ప్రతి ఏటా మాదిరిగానే ఈ సరి కూడా వినాయక చవితి వేడుకలను ఘనంగా జరుపుకోవాలి అని తాండూరు కు మంచి పేరు ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో తాండూరు డీఎస్పీ బాలకృష్ణ రెడ్డి, సిఐ సంతోష్ కుమార్, రూరల్ సీఐ అశోక్ కుమార్, చైర్మన్ స్వప్న, హిందూ ఉత్సవ కేంద్ర సమితి ప్రతినిధులు రాజు గౌడ్,నర్సింహులు, తో పాటు వివిధ పార్టీలకు చెందిన నేతలు, పలు సంఘాల నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చవితి పండుగ ఐక్యమత్యంతో శాంతియుతంగా జరుపుకోవాలి

★ పోలీస్ ఆద్వర్యంలో శాంతి సమావేశం ★ హాజరైన డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి



ధారూర్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 04)ః చవితి పండుగ ఐక్యమత్యంతో శాంతియుతంగా జరుపుకోవాలని డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి అన్నారు.బుధవారం మండల కేంద్రం లోని స్టార్ ఫంక్షన్ హాల్ లో రాబోయే వినాయక చవితి ఉత్సవాలు,మిలాద్ ఉన్నబి పండుగల నేపథ్యంలో పోలీస్ వారు వివిధ గ్రామాలకు చెందిన గణేష్ ఉత్సవ కమిటీలు,రాజకీయ నాయకులు,అన్ని మతాల పెద్దలతో శాంతి సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమా నికి వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న చవితి పండగను అందరూ ఐక్యమత్యంతో శాంతియుతంగా జరుపుకోవాలని, సూచించారు.అందరూ ఆధ్యాత్మిక భావన నిమర్జనం వరకు కలిగి వుండాలన్నారు.రాత్రి 10:00 గంటల తర్వాత ఎలాంటి సౌండ్ పెట్టరాదని, తద్వారా ఇతరులకి ఇబ్బంది కల్గించరాదని తెలిపారు.సిఐ రామకృష్ణ మాట్లాడుతూ ఈ ఉత్సవాలలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూడాల్సిన భాధ్యత ఆర్గనైజర్ ల పైన ఉందని తెలిపారు.ఎస్ఐ వేణుగోపాల్ మాట్లాడుతూ వినాయకుణ్ణి ప్రతిష్టించి ప్రతి మండపం వారు ఆన్లైన్ అప్లికేషన్ చేసుకొని,ఒక ప్రతిని పోలీస్ స్టేషన్ నందు ఇవ్వాలని ,తద్వారా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తామని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సాజిదా బేగం ఎంపీడీవో నరసింహులు, మండల విద్యుత్ అధికారి (ఎఈ) గార్లతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రుణమాఫీ పొందడానికి కుటుంబ నిర్ధారణ తప్పనిసరి

– ఆమనగల్లు మండల వ్యవసాయాధికారి శ్రీనివాస్‌గౌడ్




ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 04): రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న 2లక్షల రూపాయల లోపు పంట రుణాలు మాఫీ కాని రైతులంతా సంబంధిత ధృవపత్రాలు అందజేసి కుటుంబ నిర్ధారణ చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి పి. శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఆమనగల్లు మండల వ్యాప్తంగా అన్ని రెవెన్యూ గ్రామాలలో ఈనెల 6వరకు వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి రుణమాఫీ వర్తించని రైతుల నుండి వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. ఆమనగల్లు మండలం పోలెపల్లి, కొత్తకుంటతాండలలో బుధవారం ఏ.ఓ శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో రుణమాఫీ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలెపల్లి రైతువేదిక వద్ద రుణమాఫీ వర్తించని రైతుల నుండి పట్టాదారు పాస్‌బుక్కు, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా వివరాలు సేకరించి ప్రభుత్వం రూపందించిన ప్రత్యేక యాప్ ద్వారా రైతు కుటుంబీకుల ఫోటొలను పొందుపర్చారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ ఈనెల 6వరకు మండలంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహింస్తున్నందున రుణమాఫీ వర్తించని రైతులంతా ఈ అవకాశాన్ని సద్వినీయోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఇఓలు భూదేవి, ప్రభావతి. నిఖిత, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# మట్టి విగ్రహాలను పూజిద్దాం..

★ మేడ్చల్ కలెక్టర్ గౌతం పోట్రూ పిలుపు ★ గణేష్ విగ్రహాల పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరణ ★ వినాయక చవితికి ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను ప్రతిష్టించి పూజించాలి ★ మట్టి విగ్రహాలనే ప్రతిష్టించేలా అందరిని ప్రోత్సహించాలి ★ మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 04)ః వినాయక చవితికి ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను ప్రతిష్టించి పూజించాలని, మట్టి విగ్రహాలను ప్రతిష్టించేలా అందరిని ప్రోత్సహించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ అన్నారు.పర్యావరణానికి అనుకూలమైన మట్టి విగ్రహాలను ఎర్పాటు చేసుకోని పర్యావరణాని కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందని కలెక్టర్ అన్నారు.జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమాలలో భాగాంగ 8 అంగుళాల మట్టి గణపతి లను అందించి పర్యావరణం పై పెద్ద ఎత్తున అహగహన కార్యక్రమాలు, తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి నిర్వహంచడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అవగాహన కార్యక్రమాలలో బాగంగా జిల్లా వ్యాప్తంగా పర్యావరణ గణేష్ పోస్టర్ల ప్రదర్శన ఆటోట్రాలీ ల ద్వారా పర్యావరణ సందేశాలతో ప్రదర్శన, ప్రింట్ మరియు ఎలక్ట్రనిక్ మీడియా ద్వారా ప్రచార కార్యక్రమాలు చేపట్టేందుకు టిజి పీసీబీ సిద్దమౌతుందని పేర్కొన్నారు.. మట్టి గణపతి ద్వారా పర్యావరణ పరిరక్షణ పై పాఠశాలలో, కళాశాలల్లో క్విజ్ కార్యక్రమాలు నిర్వహించడం, చేతి వృత్తిల వారికి మట్టి విగ్రహలు తయారిపై శిక్షణ, ఆటోల వెనుక, పోస్టర్ల ప్రదర్శన, బస్టాప్ లలో హోర్డింగ్ లు మట్టి గణేష్ ల ద్వారా పర్యావరణ పరిరక్షణ పై కళాజాత కూడ నిర్వహించడం జరుగుతోంది.చెరువుల్లో మట్టి మేటలని తొలిగించటానికి చెరువులో స్వచ్ఛత కాపాడటానికి వినాయక చవితి సందర్భంగా ప్రజలు భక్తులు నడుము బిగించాలాని మట్టి తో వినాయక విగ్రహాలు తాయారు చేసి భక్తితో చెరువులోకి చేర్పొచ్చని ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ చైతన్యవంతం చేసే ప్రయత్నం చేసారు.ఈ కార్యక్రమంలో టీజీ పీసీబీ,ప్రాంతీయ కార్యాలయం, మేడ్చల్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ బి.రాజేందర్ సూచనల మేరకు వారి ఆఫీసు సిబ్బంది జి. లింగయ్య ఎయిస్ పాల్గొన్నారు.

## చెరువులో నీటి గలగలలు.... చెరువు కట్ట పైన వెలుగు జిలుగులు

★హెచ్ ఎం డి ఏ నిధులతో లైటింగ్ సిస్టం మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 04): మీర్పేట్ మునిసిపల్ కార్పోరేషన్ ఆర్.సి.ఐ రోడ్డులో గల మంత్రాల చెరువు యందు సుందరీకరణ చేసే పనులను ఒక యాజ్ఞంలా తీసుకొని చెరువులో నీటి గలగలలు... చెరువు కట్ట పైన వెలుగు జిలుగులు.. లైటింగ్ సిస్టం చేసిన మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు సబితా రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. మంత్రాల చెరువు లో చేసిన అభివృద్ధి పనులలో భాగంగా కట్ట వెంబడి ఒక కోటి రూపాయల హెచ్.యం.డి.ఏ నిధులతో నూతనంగా ఏర్పాటుచేసిన లైటింగ్ సిస్టమ్ ను ముఖ్య అతిధిగా విచ్చేసిన మాజీమంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు పట్లోల్ల సబితా ఇంద్రా రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ కార్పోరేషన్ మేయర్ యం.దుర్గా దీపలాల్ చౌహాన్,డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి,ఫ్లోర్ లీడర్లు అర్కల భూపాల్ రెడ్డి ,కార్పొరేటర్లు,కో–ఆప్షన్ సభ్యులు,మహిళా నాయకురాళ్ళు, మీర్పేట్ బి.ఆర్.యస్ పార్టీ ముఖ్య నాయకులు మరియు నాయకులు, కార్యకర్తలు వివిధ విభాగాల అధ్యక్షులు కార్యదర్శులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాలపై ఉన్న ప్రేమ ప్రభుత్వ పాఠశాలలపై లేదా...?

★కార్పొరేషన్ మేయర్ పాఠశాలలపై శ్రద్ధ చూపాలి.. ★కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశంలో ప్రభుత్వ పాఠశాలలకు ఏడాదికి ( కోటి) బడ్జెట్ కేటాయించాలి ★11 రోజుల ఉత్సవాలలో కోటి 15 లక్షలు... ప్రభుత్వ పాఠశాలలకు ఏడాదికైనా ఏమి లేదు..? ★బడంగ్పేట్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి ఇబ్రహీం శేఖర్



బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 04): ప్రభుత్వాలకు దేవాలయాలపై ఉన్న ప్రేమ పాఠశాలలపై లేదా..., 11 రోజుల ఉత్సాహాలలో కోటి 15 లక్షలు ప్రభుత్వ పాఠశాలలకు ఏడాదికైనా ఏలాంటి బడ్జెట్ లేదు అని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఇబ్రహీం శేఖర్ సూటిగా ప్రశ్నించారు. బుధవారం నాడు ఆయన బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో డిప్యూటీ మేయర్ ఛాంబర్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ గురుకుల పాఠశాలల విద్యార్థుల సమస్యల గురించి ఆయన మాట్లాడుతూ... ఇటీవల బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నున్న వినాయక చవితి ఉత్సాహాలకు అభివృద్ధి కోసం అన్ని దేవాలయాలకు ఒక కోటి 15 లక్షల రూపాయలు మంజూరు చేస్తూ కార్పొరేషన్ తీర్మానం చేసిందని దానిని తాము స్వాగతిస్తున్నామన్నారు. బడంగ్పేట్ లోని వివిధ ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు కనీసం తాగేందుకు మంచి నీరుగాని, విద్యార్థులకు టాయిలెట్స్ లాంటి కనీస సౌకర్యాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా పాఠశాలలను పరిశుభ్రత చేయటానికి సీపర్ల్ లేరు దేవాలయాలపై చూపిస్తున్న ప్రేమను పాఠశాల, కళాశాలల పై చూపించి ప్రతి సంవత్సరం ప్రతి పాఠశాలకు కోటి రూపాయలు నిధులు మంజూరు చేయాలని ఆయన కోరారు. కార్పొరేషన్ మేయర్ ప్రభుత్వ పాఠశాలలపై విద్యార్థుల సమస్యలపై శ్రద్ధ చూపాలని విజ్ఞప్తి చేశారు. కార్పొరేషన్ కార్పొరేటర్లు ప్రజాప్రతినిధులు కౌన్సిల్ సమావేశంలో బడ్జెట్ పెట్టడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రభుత్వ పాఠశాల కళాశాలలను పరివేక్షించి వారి సమస్యలను వెంటనే తీర్చాలని ప్రాధేయపడుతూ విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే తో పాటు ప్రజా ప్రతినిధులు నిరుపేద విద్యార్థి చదువుకోటానికి ప్రతి ఒక్కరూ సహకరిస్తూ ముందుండాలని కోరారు. బడంగ్పేట్ గణేష్ ఉత్సవ సమితి ప్రభుత్వ పాఠశాల సమస్యలకు లక్ష రూపాయలు ఇస్తామని, అదేవిధంగా బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి కమిటీ వారు 5 లక్షల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారు. విలేకరుల సమావేశంలో ఇబ్రహీం శేఖర్ గణేష్ ఉత్సవ కమిటీలకు ధన్యవాదాలు తెలియజేశారు. గత ప్రభుత్వం, ఈ ప్రభుత్వంగానే పాఠశాలలపై ప్రత్యేక శ్రద్ధ చూపించిన ప్రభుత్వం నేడు పాఠశాలలను గాలికి వదిలి వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ప్రభుత్వం దృష్టి సారించి పేద విద్యార్థులు చదువుకునే పాఠశాలలపై తమ ప్రేమను కనబరచాలని బడంగ్ పేట కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ బి .ఎస్.పి రాష్ట్ర కార్యదర్శి ఇబ్రహీం శేఖర్ కోరారు.

# పారిశుధ్య పనులు, పల్లె ప్రకృతి వనాలను పరిశీలన

★పారిశుధ్యం లోపించి అంటువ్యాధులు ప్రభలకుండ కార్యదర్శులు పర్యవేక్షించాలి : ఎంపిడిఓ కుసుమమాధూరి





ఆమనగల్లు, మేజర్న్యూస్ (సెప్టెంబర్ 04): ఆమనగల్లు మండలంలోని మేడిగడ్డ తాండ, శంకర్ కొండ తండా గ్రామపంచాయతీలలోని పల్లె ప్రకృతి వనాలను బుధవారం ఎంపిడిఓ కుసుమ మాధురి పరిశీలించారు.ఈసందర్భంగా ఆయా గ్రామపంచాయతిల పరిధిలోని సామాయిపల్లి, కేశ్యతాండలలో ఇటీవల కురిసిన వర్షాలు దృష్ట్యా గ్రామపంచాయతీలలో పారిశుధ్య పనులను ఆమె పరిశీలించి సిబ్బందితో బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. అదేవిధంగా శంకర్కొండ తాండలో అమ్మ ఆదర్శపాఠశాల కింద మంజూరైన 50వేల రూపాయలతో చేపట్టనున్న పనులను ఆమె ఉపాధ్యాయులకు వివరించారు. అంతకుముందు గ్రామపంచాయతి రికార్డులను ఎంపిడిఓ పరిశీలించారు. మొక్కల పెంపకంలో భాగంగా ఏపుగా పెరిగిన మొక్కలకు కార్బన్ రేటింగ్ నిర్ణయించే విధానం ద్వారా జిల్లాను పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయడం జరిగిందని, ఆయా మొక్కల వివరాలు సేకరించాలని ఆమె గ్రామ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందికి సూచించారు. పెరిగిన మొక్కలకు గ్రేడింగ్ విధానంలో లెక్కించి ఐ ఓ ఆర్ ఎస్ న్యూఢిల్లీ సంస్థ ద్వారా నిధులను గ్రామపంచాయతీలకు అందించనున్నట్లు ఎంపిడిఓ వివరించారు. పెరిగిన మొక్కల వివరాలను చేపట్టాలని రూరల్ డెవలప్మెంట్ కమిషనర్ ఆదేశించిందని ఆమె చెప్పారు. ఈ సందర్భంగా మొక్కల వివరాలు సేకరించే విధానంపై ఆమె అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏపీవో మాధవరెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ జయమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ రవీందర్, కార్యదర్శి విజయ తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ బస్సుల ఫిట్నెస్పై తనిఖీ చేపట్టాలి : ఏబీవీపీ డిమాండ్



చేవెళ్ల, మేజర్న్యూస్ (సెప్టెంబర్ 4)ః ప్రైవేట్ పాఠశాలల బస్సులల్లో పరిమితికి మించి విద్యార్థులు ఎక్కిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ చేవెళ్ల నగర కార్యదర్శి మహిపాల్ డిమాండ్ చేశారు. ఏబీవీపీ చేవెళ్ల శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఎంఈవో కార్యాలయం సిబ్బందికి బస్సుల పరిమితిపై వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.... చేవెళ్ల మండలంలోని ప్రైవేట్ పాఠశాలల బస్సుల్లో విద్యార్థులను పరిమితికి మించి అధిక సంఖ్యలో ఎక్కించడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. కొన్ని సందర్భాల్లో బస్సులు అదుపుతప్పినప్పుడు అదృష్టం బాగుండి విద్యార్థులు స్వల్పగాయాలతో బయటపడుతున్నారని, ప్రమాదవశాత్తు పెద్ద ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరని ప్రశ్నించారు. ఇప్పటికైన అధికారులు స్పందించి ప్రతి పాఠశాలల్లోని బస్సులకు ఫిట్నెస్ ఉందా లేదా అనుభావం ఉన్న డ్రైవర్లు ఉన్నారా లేరా, మౌలిక సదుపాయాలు కల్పిస్తుందో లేదో చూడాలని నిబంధనలకు విరుద్ధంగా ఉంటే తగిన పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు ప్రదీప్, అనిల్, కిషోర్, శివ, విజయ్, నితీష్, ప్రణయ్, హరీష్ విద్యార్థులు ఉన్నారు.

## డిగ్రీ కళాశాలలో అతిధి అధ్యాపకుల నియామకానికి దరకాస్తుల ఆహ్వానం

– ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ శర్వాణి

ఆమనగల్లు, మేజర్న్యూస్ (సెప్టెంబర్ 04): ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2024-25 తెలుగు, ఇంగ్లీష్, అర్ధశాస్త్రం, రాజనీతిశాస్త్రం, వాణిజ్యశాస్త్రం విభాగాల్లో బోధించేందుకు అతిధి అధ్యాపకుల పోస్టుకు దరకాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ ప్రిన్సిపల్ డాక్టర్ శర్వాణి తెలిపారు. అభ్యర్థులు కనీసం 55శాతం మార్కులతో పి.జి విద్యార్హత కలిగివుండాలని, పిహెచ్డి, ఎన్ఇటి, ఎస్ఇటి ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందని ఆమె తెలిపారు. అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈనెల 5న గురువారం సాయంత్రం 4 గంటల లోపు ఆమనగల్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు దరకాస్తులు అందజేయాలని ఆమె కోరారు. ఈమేరకు బుధవారం ప్రిన్సిపల్ డాక్టర్ శర్వాణి ఒక ప్రకటనలో అతిధి అధ్యాపకుల పోస్టుకు దరకాస్తుల వివరాలు వెల్లడించారు.

# విద్యార్థులు ఐకమత్యంతో కలిసి ఉండాలి

★బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 04): కొత్తవారు పాతవారు అనే తేడా లేకుండా విద్యార్థులంతా ఐకమత్యంతో కలిసిమెలిసి విద్యను ఆర్జించాలని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి అన్నారు. బడంగ్పేట్ డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ పార్టీ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ఆమె మాట్లాడారు... విద్యార్థులు కొత్త పాత తేడా లేకుండా కలిసిమెలిసి ఉండాలని కోరారు. త్వరలోనే ప్రత్యేక భవనానికి మార్చేందుకు ప్రయత్నం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సిహెచ్ ప్రసాద్, పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ మల్లేశం, విద్యార్థులు, కళాశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పార్ట్ టైం ఉద్యోగులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

★ఎస్సీ గురుకులాల్లో అర్ధాంతరంగా పార్ట్ టైం ఉద్యోగుల దారుణం
★రోడ్డున పడ్డ వందలాది కుటుంబాలు
★విధుల్లోకి తీసుకోవాలని టిజిఎస్ డబ్ల్యూఆర్ఈటిఎల్ఎ డిమాండ్



కందుకూరు,మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 04): తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలలో పనిచేస్తున్న పార్ట్ టైం ఉద్యోగులను అర్ధాంతరంగా తొలగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ఉద్యోగ ఉపాధ్యాయ అధ్యాపకుల సంఘం సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆవుల సైదులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోలు జోసెఫ్ బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ....గత పదిహేను సంవత్సరాల నుండి ఎస్సీ గురుకుల పాఠశాలల్లో ఎంతోమంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి ఎస్సీ గురుకులాల అభివృద్ధికి పాటుపడిన పార్ట్ టైం ఉద్యోగులను విద్యా సంవత్సరం మధ్యలో అర్ధాంతరంగా తొలగించడం అన్యాయమని, విద్యా సంవత్సరం మధ్యలో ఉపాధ్యాయులను తొలగించడం వల్ల పేద విద్యార్థుల చదువులకు కలిగే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వారిని వెంటనే విధులలోకి తీసుకోవాలని కోరారు. వందలాదిమంది పార్ట్ టైం ఉద్యోగులను అర్ధాంతరంగా తొలగించడం వల్ల వారి కుటుంబాలు రోడ్డున పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే గురుకుల ఉపాధ్యాయుల నోటిఫికేషన్లలో వారికి మొదటి ప్రాధాన్యతనివ్వాలని వారు డిమాండ్ చేశారు.

# భారతీయ కిసాన్ సంఘ్ నూతన కమిటీ



కందుకూరు, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 04): భారతీయ కిసాన్ సంఘ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం కందుకూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు గడిగే గజేంద్ర గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్యామ్ సుందర్ రెడ్డి, నరసింహ గౌడ్, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి నోముల గోవర్ధన్ రెడ్డి ల ఆధ్వర్యంలో నూతన కమిటీని ప్రకటించారు. అధ్యక్షులుగా సురసాని సీతారెడ్డి, కార్యదర్శిగా బుడ్డోల్ల ఈశ్వరయ్య గౌడ్, ఉపాధ్యక్షులు కృష్ణ గౌడ్, గంగుల రవీందర్ రెడ్డి, కోశాధికారిగా సురసాని యాదగిరి రెడ్డి, కార్యదర్శి చిట్టే లక్ష్మణ్, సలహాదారులు సురసాని వెంకటరెడ్డి, నవీన్ కుమార్ మిశ్రా, కమిటీ ఎగ్జిక్యూటివ్ సభ్యులు పాశం శ్రీనివాస్, బద్దుల రమేష్, చంద్రశేఖర్ రెడ్డిలను ప్రకటించారు.

# పండుగలు ప్రశాంత వారావరంలో జరుపుకోవాలి

### ● జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి



పీస్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి.

పరిగి మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 04)ః పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి అన్నారు. బుధవారం పరిగి పట్టణంలో గ్రీన్ పార్క్ హోటల్ లో వినాయక చవితి, నిమజ్జన వేడుకలపై శాంతి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి మాట్లాడుతూ ....వచ్చే వినాయక చవితి ఉత్సవాలను ప్రజలందరు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలన్నారు. చవితి,నిమజ్జన ఉత్సవాలలో కొందరు ఆకతాయిలు సృష్టించే వధంతులు, అసత్య ప్రచారాలను నమ్మొద్దన్నారు. వినాయకులు ప్రతిష్టించే వారు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. మండపాల వద్ద డీజే, సౌండ్ లతో ఇతరులను ఇబ్బందులు పెట్టరాదన్నారు. నిమజ్జనం రోజున వినాయకులను త్వరగా తరలించేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని, త్వరగా తరలిస్తేనే అందరు వినాయకులను చూస్తారని అన్నారు. వినాయక ఉత్సవాలపై సీసీ నిఘా, వాలంటీర్ల పర్యవేక్షణ ఉంటుందన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం చేస్తే కఠిన చర్యలు తప్పవనిహెచ్చరించారు. ప్రజా ప్రతినిధులు, ఉత్సవ సమితి ప్రతినిధులు, రాజకీయ నేతలు, ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఉత్సవాలను ప్రశాంతంగా జరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పరిగి డిఎస్పి కరుణసాగర్ రెడ్డి,సిఐ శ్రీనివాస్,ఏఈ ఖాజా, తహసీల్దార్ ఆనంద్ రావు, మున్సిపల్ చేర్మెన్ ముకుంద అశోక్,ఆయా శాఖల అధికారులు, హిందూ ఉత్సవ సమితి సభ్యులు,పలువురు రాజకీయ. సంఘాల నాయకులు,విద్యుత్ సిబ్బంది,ఎక్సైజ్ తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



పీస్ కమిటీ సమావేశానికి హాజరైన ప్రతినిధులు

# ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు : ఇన్స్పెక్టర్ శ్రీనాథ్



శామీర్ పేట, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 04) : విద్యార్థులు ర్యాగింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని శామీర్ పేట పోలీస్ ఇన్స్పెక్టర్ శ్రీనాథ్ హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రం శామీర్ పేట లోని ఎస్ పి ఆర్ జూనియర్, డిగ్రీ కళాశాలలో యాంటి ర్యాగింగ్, మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల పై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ శ్రీనాథ్ మాట్లాడుతూ ఎవరైనా ర్యాగింగ్ కు పాల్పడితే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని, ర్యాగింగ్ చట్టం కింద కేసులు నమోదైన విద్యార్థులు భవిషత్తులో ఎటువంటి ఉద్యోగానికి అర్హులు కాలేరని తెలిపారు. ర్యాగింగ్ కు పాల్పడిన విద్యార్థులపై నాన్బెయిలబుల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా ర్యాగింగ్ కు పాల్పడినట్లయితే కళా శాల యాజమాన్యందృష్టికి, పోలీస్ దృష్టికి తీసుకు రావాలని సూచించారు. విద్యార్థులు మత్తు పదార్థాల జోలికి వెళ్లరాదని, ఎవరైనా మత్తు పదార్థాలు సేవిస్తే పోలీసుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. బాగా చదువుకోని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, సమాజానికి మంచి పేరు తెచ్చే పౌరులుగా ఎదగాలని సూచించారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రైవేట్ హెల్త్ కేర్ నిపుణులు వైద్య చట్టాలకు లోబడి పనిచేయాలి

### మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్త





మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(సెప్టెంబర్,4) : ప్రైవేట్ హెల్త్‌కేర్ నిపుణులు వైద్య పరమైన అంశాలపై చట్టపరమైన ప్రమాణాలకు కట్టుబడి ఉండాల్సిన అవసరముందని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్త అన్నారు. అందుకుగాను వైద్య ఆరోగ్య శాఖ వారికి అవసరమైన అవగాహణ, శిక్షణలు ఇవ్వాలని ఆమె సూచించారు. బుధవారం ఘట్కేసర్ మండలంలోని నీలిమ ఇన్సిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ చట్టం, ఫ్రీ కాన్సెప్షన్ ,ఫ్రీ నేటల్ డయాజ్ఞస్టిక్ టెక్నిక్స్ చట్టం, గర్భ నిరోధక చట్టం, సరోగసి చట్టం, ఆయుస్మాన్ భారత అమలు, వెక్టర్ బోర్న్ అండ్ కమ్యూనికబుల్ డిసీజెస్, రొటీన్ ఇమ్యూనసై జేషన్ అండ్ చైల్డ్ ఇమ్యూసై జేషన్ లతో పాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన అన్ని చట్టాల పై అవగాహన కల్పించేందుకు ఇక్కడ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా, అదనపు కలెక్టర్ రాధికా గుప్త మాట్లాడుతూ... రోగి హక్కులను పరిరక్షించడానికి ,నైతిక వైద్య విధానాలను నిర్ధారించుకుంటూ,



ప్రజారోగ్య ప్రమాణాలను మెరుగు పర్చాలన్నారు.

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా: రఘునాథ స్వామి మాట్లాడుతూ...

ఈ శిక్షణలు ఆరోగ్య సంరక్షణ సౌకర్య విధానాలను మెరుగు పరచడానికి ఉపయోగ పడతాయాన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ ఆసుపత్రుల డాక్టర్లు, మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

### ఇరిగేషన్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా నిఖిత

### ● ఏ సమస్య ఉన్న మమ్మల్ని సంప్రదించండి : ఏఈఈ నిఖిత



మేడ్చల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 4) :మేడ్చల్ ఇరిగేషన్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా నిఖిత మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ

మేడ్చల్ మండలంలో కుంటలు, కాలువలు కబ్జాకు గురైనట్లు మీ వద్ద సమాచారం ఉంటే వెంటనే మాకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఆమె పేర్కొన్నారు. వివరాలు అందించాల్సిన వారు 9703290009, 96762 96960 నంబర్లలో సంప్రదించాలని ఆమె తెలిపారు.

### సాల్వో ఎక్స్ ప్లోసివ్ కంపెనీ నుండి

# సర్కార్ భూమిని కాపాడండి

### కీసర తహసీల్దార్‌కు వినతి సమర్పించిన అంకిరెడ్డి పల్లి గ్రామస్థులు



కీసర,మేజర్ న్యూస్:కోట్ల రూపాయల విలువ చేసే సర్కార్ భూమిని అక్రమంగా సాల్వో కంపెనీ కబ్జా చేస్తోందని చర్యలు తీసుకోవాలని కీసర మండల తహశీల్దార్ కి అంకిరెడ్డి పల్లి గ్రామస్థులు మోర పెట్టుకున్నారు. అంకిరెడ్డి పల్లి గ్రామంలో అత్యధికంగా సీలింగ్, అసైన్డ్, ప్రభుత్వ భూమి ఉందని దీని ఆసరాగా చేసుకున్న సాల్వో ఎక్స్ ప్లోసివ్ కంపెనీ దౌర్జన్యంగా కబ్జాలకు పాల్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ రెవెన్యూ సర్వే నంబర్ 886,887,917,918లో ప్రభుత్వ భూమి అత్యధిక విస్తీర్ణంలో ఉందని కన్నేసిన సాల్వో కంపెనీ అక్రమ పద్దతిలో ప్రహరీ నిర్మాణాలు చేస్తుంనదంటూ బుధవారం గ్రామస్థులు వినతిపత్రం సమర్పించారు. ఈ విషయంపై గతంలోనూ తమరి దృష్టికి తీసుకువస్తే చర్యలు తీసుకున్నారని నాడు నిలిపిన నేడు ఆ కబ్జాల పరంపర కొనసాగుతుందని గుర్తుచేశారు. అంకిరెడ్డి పల్లి గ్రామంలోని ప్రభుత్వ భూమి కబ్జాలపై చర్యలు తీసుకోవాలని లేదంటే గ్రామాస్థులందరం ముఖ్యమంత్రి కార్యాలయం వద్ద నిరసనకు దిగుతామని తెలియజేశారు.

### శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద

# ఘనంగా అన్నదానం



శామీర్ పేట, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 04) : శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద ఘనంగా అన్నదానం చేపట్టారు. బుధవారం శామీర్ పేట మండలం తూముకుంట మున్సిపల్ ఉప్పర్ పల్లి పరిధిలోని శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా శ్రీ గాద గ్రామానికి చెందిన గౌరినేని మాణిక్యరావు ధర్మపత్ని కీ.శే. వజ్రమ్మ, కుమారుడు లక్ష్మణరావు- చందన దంపతులు, కుటుంబ సభ్యులు ప్రద్యుమ్, దేవాన్స్‌లు అన్నదానం చేపట్టారు. వివిధ గ్రామాల భక్తులు పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు.

# ధారూరు సిఐగా బాధ్యతలు చేపట్టిన బి.భీమ్ కుమార్



ధారూర్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 04): ధారూర్ సీఐగా బి.భీమ్ కుమార్ బుధవారం రాత్రి బాధ్యతలు చేపట్టారు. ఇదివరకు ధారూరు సిఐగా పనిచేసిన రామకృష్ణ ఐజి కార్యాలయానికి బదిలీ కాగా ఆయన స్థానంలో గద్వాల సీఐగా పనిచేస్తున్న బి.భీమ్ కుమార్ ను ధారూర్ సిఐగా నియమించారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం సిఐ బి.భీమ్ కుమార్ మాట్లాడుతూ... తన సర్కిల్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా సర్కిల్ పరిధిలోని ఆయా మండలాల ప్రజా ప్రతినిధులు, ప్రజలు తమకు సహకరించాలని కోరారు.

# పేదింటి ఆడపడుచులకు ..కళ్యాణ లక్ష్మి ఒక వరం

- 152 మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేత
- ఎమ్మెల్యే రంగారెడ్డి, ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి





యాచారం మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 04): తెలంగాణ రాష్ట్రంలో పేదింటి ఆడపడుచులకు పెద్ద దిక్కుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం ఇబ్రహీంపట్నం శాస్త్ర గార్డెన్ లో నాలుగు మండలాల, నాలుగు మున్సిపాలిటీల, కళ్యాణ లక్ష్మి, షాద్ ముబారక్ చెక్కుల పంపిణీ తహసిల్దార్ ల అధ్యక్షతనతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి అనేది ఒక వరమని భావించారు. నిరుపేదలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం కోరుకుంటుందని అన్నారు. ప్రజల కోసమే కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని అన్నారు. గత ప్రభుత్వం పేద ప్రజలకు విరుద్ధంగా పని చేసిందని ఆయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో యాచారం మండలానికి కళ్యాణ లక్ష్మి 138 మంది, షాద్ ముబారక్ 14 మంది, మొత్తం 150 మంది లబ్ధిదారులకు 1,52 కోట్లు ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కులు అందజేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నేతలు సూచించారు.ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు అప్రతంగా ఉండాలని కోరారు. వర్షాలతో చెరువులు కుంటలు బావులు నుండి బాగా పంటలు పండి రైతులు సంతోషంగా ఉండాలని ఎమ్మెల్యే, ఎంపీ దీవించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ మాజీ వైస్ చైర్మన్ లిక్కి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ పడకంటి శేఖర్ గౌడ్, చిన్నోళ్ల జహంగీర్, గాలయ్య, గుండ్లపల్లి మురళి, రాజిరెడ్డి, బట్టు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సాయం మరువలేనిది



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 04): వరదల్లో సర్వం కోల్పోయినవారికోసం తెలంగాణ రాష్ట్ర ఉద్యోగులు ఒక రోజు వేతనాన్ని ఇవ్వడం సంతోషకరమని కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్ అన్నారు. ఉద్యోగులు తమ ఒకరోజు వేతనం రూ.130కోట్లను వరద బాధితులకు అందజేస్తున్నట్లు ప్రకటించడంపట్ల హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పినపాక ప్రభాకర్ మాట్లాడుతూ.. ఇటీవల కురిసిన వర్షాలకు ఇల్లు కూలిపోయినవారితోపాటు వరదల్లో సర్వం కోల్పోనవారికి అండగా ఉండేందుకు రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు ముందుకు రావడం శుభపరిణామమని, ఉద్యోగుల సాయం మరువలేనిదని కొనియాడారు.

## గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా అవకాశం కల్పించాలి

- ఖానాపూర్ మాజీ సర్పంచ్ మన్నె గండయ్య



గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 04) : గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా తనకు అవకాశం కల్పించాలని నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని ఖానాపూర్ మాజీ సర్పంచ్ మన్నె గండయ్య అన్నారు. బుధవారం ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. తాను పార్టీలో చేరిన నాటి నుంచి నేటి వరకు పార్టీ కోసం శ్రమించి పార్టీ బలోపేతానికి శ్రమించానన్నారు. గతంలో నార్సింగి మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్‌గా పని చేసినట్లు వివరించారు. ప్రజలకు ఇప్పటి వరకు పార్టీ తరపున విశిష్ట సేవలు అందించేందుకు చొరవతో పని చేశానని గుర్తు చేశారు. 35 సంవత్సరాల నుంచి ఎంతో కష్టపడి పార్టీ క్షేమం కోసం పార్టీని కాపాడుకునే పనిలో అనేక కార్యక్రమాలు చేసి ఇప్పటి వరకు కాంగ్రెస్ పార్టీ తప్ప వేరే పార్టీలోకి వెళ్లలేదని గుర్తు చేశారు. పార్టీలో ఉండే ప్రజల్లో ఉంటూ పార్టీ కోసం కష్టపడినట్లు వివరించారు. ఇప్పటి వరకు పార్టీకి ఎలాంటి చెడ్డపేరు వచ్చేలా ప్రవర్తించలేదన్నారు. కావున తనపై నమ్మకంతో గుడిమల్కాపూర్ చైర్మెన్‌గా పదవిని ఇవ్వాలని ఆశిస్తున్నానని వివరించారు.

## మానసికంగా బాగలేని అమ్మాయి అదృశ్యం



చేవెళ్ల, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 4)మానసిక పరిస్థితి బాగలేని లేని అమ్మాయి అదృష్టమైన సంఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ లో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని ఈర్లపల్లి గ్రామానికి చెందిన ఎండి దస్తగిరి చెల్లెలు ఫరీదా బేగం మానసిక పరిస్థితి బాగలేకకపోవడంతో పాటు మూర్ఛవ్యాది కూడా ఉందని తెలిపారు. మంగళవారం రాత్రి తన బెడ్ రూమ్ లో పడుకొని ఉందని, అర్ధరాత్రి 12:30 అన్న దస్తగిరికి మేలుకొని చూడగా చెల్లెలు కనిపించకపోవడంతో చుట్టుపక్కల తెలిసిన వారి దగ్గర వెతికిన ఆచూకీ లభించకపోవడంతో చేవెళ్ల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## ప్రభుత్వ ఆసుపత్రికి బీరువాలు అందజేత



చేవెళ్ల, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 4)చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో పరికరాలు తదితర వస్తువులు ఉపయోగించుకునేందుకు చేవెళ్లకు చెందిన బీమనపల్లి సాయి కుమార్, చెనిగల రామకృష్ణ బుధవారం రెండు బీరువాలను ఆసుపత్రికి అందచేశారు. ఈ సందర్భంగా సామాజికవేత్త రామకృష్ణా రావు మాట్లాడుతూ... ప్రభుత్వ ఆసుపత్రులకు ప్రభుత్వ నిధులతో పాటు దాతల సహకారం కూడా ఉండాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి దాతలు ముందుకొస్తే పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వీలుంటుందన్నారు. దాతలు అందించిన బీరువాలను నిరుపయోగంగా ఉంచకుండా వాడుకోవాలని ఆసుపత్రి వైద్యులు, సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు సాజియ, కౌన్సిలర్ ప్రతాప్ రెడ్డి, నర్సులు, సిబ్బంది ఉన్నారు.

## నేడు కల్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ

కేశంపేట్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 4):05-09-2024న ఉదయం 9 గంటలకు స్థానిక ఎమ్మెల్యే చేతుల మీదుగా షాద్ నగర్ లోనీ %మీరాా% క్యాంపు కార్యాలయం నందు కేశంపేట మండలలోని పలు గ్రామాల 30 మంది మహిళలకు (లబ్దిదారులకు) కల్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ చేస్తున్నట్లు ఓ ప్రకటనలో తహశిల్దార్ తెలిపారు.

## ట్రిబుల్ (ఆర్ ఆర్ ఆర్) కు మార్కింగ్

- కొందరి రైతుల్లో ఆనందం, మరికొందరి రైతులు భూములు పోతావని ఆందోళన
- రియల్ వ్యాపారస్తులకు పండగే పండుగ
- భూ.. వ్యాపారస్తులకు చిగురిస్తున్న వ్యాపార ఉత్సాహాలు




కేశంపేట్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 4): మండలం పరిధిలోని కాకునూరు, కొండారెడ్డిపల్లి ,తలకొండపల్లి శివార్ రీజినల్ రింగ్ రోడ్డు ట్రిబుల్ (ఆర్ ఆర్ ఆర్) దక్షిణభాగం పనులు నిర్వహణకు కేంద్రం ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, చర్యలు చేపట్టినది సెప్టెంబర్ మొదటి వారంలో భూసేకరణ చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి అన్న మాట ప్రకారం సేకరణ నిర్వహిస్తున్నట్లు తెలుస్తుంది.

వర్షాలు వాగులు వంకలు పారుతున్న లెక్కచేయకుండా ప్రైవేట్ సంస్థలు ద్వారా కేశంపేట్ మండల పరిధిలోని పలు గ్రామాలలో మార్కింగ్ చేస్తున్నట్లు సమాచారం. ఉత్తరభాగం అనగా హైదరాబాదు కు ఉత్తరం తూప్రాన్ గజ్వేల్ భువనగిరి తదితర ప్రాంతాలు మరెన్నో దక్షిణ భాగం హైదరాబాదుకు

అనగా సంగారెడ్డి కంది, శంకర్ పల్లి, షాద్ నగర్, కేశంపేట మండలం, తలకొండపల్లి, కర్తాల్, యాచారం, ప్రాథమికంగా నిర్ధారించిన ఆయా ప్రాంతాలలో మార్కింగ్ పనులు ప్రారంభించారు. ప్రైవేట్ సంస్థల ద్వారా ఈ మార్కింగులు చేస్తున్నట్లు సమాచారం సాటిలైట్ ద్వారా అలైన్మెంట్ చేసిన అధికారులు జియో టాపింగ్ పూర్తి చసి ఆయా ప్రాంతాలలో భూములు ఉన్న రైతుల వివరాలు గ్రామ సర్వేనెంబర్ వారిగా సేకరిస్తున్నట్టు తెలుస్తుంది. కేశంపేట్ మండలం కాకునూరు, కొండరెడ్డిపల్లి, శివారులలో తలకొండపల్లి మండలం శివారులలో వారం రోజులుగా మార్కింగ్ చేపడుతున్నారు. ప్రతి 10 కిలోమీటర్లకు ఒక బృందం 15 నుండి 20 మంది అధికారులు ఒక బృందాన్ని ఏర్పాటు చేసి సర్వే చేస్తున్నట్లు తెలుస్తుంది. సర్వే అనంతరం ప్రభుత్వ అధికారులు రైతుల ను సమావేశం పరిచి వ్యవసాయ భూములు మార్కెట్ వ్యాల్యూషన్ ప్రకారం కాకుండా భూములు కోల్పోతున్న రైతులకు అధిక పరిహారం దక్కేందుకు రిజిస్ట్రేషన్ విలువలు భారీగా పెంచుతున్నట్లు రైతులను ఆదుకోవాలని ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించినట్లు తెలుస్తోంది. గత మూడు నాలుగు రోజులుగా ఈ ప్రాంతంలో ట్రిబుల్ (ఆర్ ఆర్ ఆర్) మార్కింగ్ చేయడంతో కొంతమంది రైతులు ఆనందోత్సవంలో ఉన్నారు. మరికొందరు రైతులు భూములు పోతున్నాయని ఆందోళన చెందుతున్నట్లు తెలుస్తుంది. రియల్ వ్యాపారస్తులు సంబరాలు చేసు కుంటున్నారు. రియల్ వ్యాపారం జోరుగా సాగుతుందని ఉత్సాహంగా చర్చిం చుకుంటున్నారు. ఏదేమైనా ట్రిబుల్ (ఆర్ ఆర్ ఆర్) దక్షిణ భాగం మండలాలలో గ్రామాలు అభివృద్ధి చెందుతాయని పలువురు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## డిసిపికి మట్టి గణపతిని బహుకరించిన మాజీ సర్పంచ్ ఎల్.ఎన్.రెడ్డి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 04): కడ్తాల్ మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన గణేష్ ఉత్సవాల పీస్ కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన శంషాబాద్ డిసిపి ప్రసాద్‌ను కడ్తాల్ తహసీల్దార్ ముంతాజ్‌బేగం, సి.ఐ శివప్రసాద్, తాజా మాజీ జడ్‌పిటిసి జర్పుల దశరథ్‌నాయక్, తాజా మాజీ ఎంపిటిసి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులతో కలిసి సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు, కడ్తాల్ తాజా మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి శాలువాతో సత్కరించి మట్టి గణపతిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలుష్య నివారణలో భాగంగా ప్రతియేటా ఉత్సవకమిటీలు, ప్రజలకు మట్టి గణపతులను పంపిణి చేస్తున్నట్లు డిసిపికి వివరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కంబాలపల్ల పరమేష్, మాజీ సర్పంచ్ వేణుగోపాల్, నాయకులు నర్సింహ్మాయ్య, సులేమాన్, జహంగీర్‌బాబా, యువజన సంఘాల నాయకులు మహేందర్, అశోక్ రెడ్డి, రాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.